

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 213 | ది. 30-10-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 213 | Date : 30-10-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## తెలంగాణ కెబినెట్‌లోకి అజారుద్దీన్

**హైదరాబాద్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** క్రికెట్ టీం ఇండియా మాజీ కెప్టెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అజారుద్దీన్ ను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈమేరకు ఆయన అక్టోబర్ 31న ఉదయం 11 గంటలకు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరును ప్రభుత్వం సూచించింది. దీంతో ఎమ్మెల్సీ చేసి ఆయన్ని హైదరాబాద్ నుంచి మంత్రిగా చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. క్రికెట్ కెరీర్ ముగిసిన తర్వాత, అజారుద్దీన్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజారుద్దీన్ గతంలో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అంతేకాదు 2019లో ఆయన హెచ్ సి ఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత



**అమరావతి,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ సుబేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఏపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఏపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిష్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఏపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఏపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏపీలో మొంథా తుపాను బీభత్సం

- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు





**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**జిల్లాల్లో తీవ్ర నష్టం..** ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు. పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి (ఎన్ హెచ్-16)పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

**ప్రభుత్వ సహాయక చర్యలు సీఎం పర్యటన..** ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలోని ఉడెలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్టంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- ఐదు జిల్లాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే
- బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పరిశీలన
- కోనసీమ జిల్లా ఓడలరేవులో ల్యాండ్ కానున్న సీఎం

**అమరావతి, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు తన పర్యటనను ప్రారంభించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న ఐదు జిల్లాల్లో ఆయన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పర్యటించి, నష్టం తీవ్రతను స్వయంగా అంచనా వేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, కోడూరు, నాగాయలంక మీదుగా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తూ పరిస్థితులను సమీక్షిస్తారు. అనంతరం కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవు వద్ద ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అవుతుంది. ఓడలరేవుకు చేరుకున్న తర్వాత ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తారు. మొంథా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలిస్తారు. రైతులను పరామర్శించి, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకుంటారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

## మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఆరా...

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం...
- క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు...



**హైదరాబాద్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం కావడం... పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబో సిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచిం చారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచిం చారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికా రులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

-ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి








**బాపట్ల, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వేమూరు నియోజకవర్గం, వేమూరు, కొల్లూరు మండలాలలో స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తో కలసి పర్యటించారు. ముందుగా జంపని గ్రామం మరియు కొల్లూరు జడ్పీ హై స్కూల్స్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లు బాహున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత క్రపా గ్రామం నందు నీట మునిగిన వరి పంటను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల తో అధికారులు చేపట్టిన ముందస్తు చర్యలు వల్ల రాష్ట్రంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పునరావాస కేంద్రాల్లో వసతుల పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. 49 పునరావాస కేంద్రలలో 2229 మంది ఉన్నారు. కొల్లూరు మండలం, క్రప గ్రామం నందు తుఫాన్ కు దెబ్బతిన్న వరి పొలాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆనంద బాబుతో కలసి కొలుసు పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరసగా తుఫాన్లు రావడంతో రైతులకు చాలా వరకు నష్టం జరిగింది. రైతులకు ప్రభుత్వము అండగా ఉంటుందన్నారు. పంట పెట్టిన ప్రతి రైతును ప్రభుత్వం అందుకుంటుంది. వివిధ పంటల నష్టం పై వెంటనే పరిశీలించి నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పంట పొలాల్లో నిలిచిన నీటి వెంటనే తొలిగించుటకు అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. కాల్వలు అన్నింటినీ పరిశీలించి నీరు వెళ్లేలాగా ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలతో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు.

## ముందస్తు చర్యలతో విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడిన సీఎం చంద్రబాబు

- ఆర్టీజీఎస్ నుంచి ఇచ్చిన సంహాలు, ఆదేశాలతో సత్ఫలితాలు
- 99.1శాతం విధుల్లో ఉన్న వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకుని మొంథా విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సుదీర్ఘ పరిపాలనా దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ పెద్దగా తీసుకున్న చర్యల కారణంగానే ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని పేర్కొన్నారు. వాతావరణ శాఖ నుంచి తుపాన్ తీవ్రతపై హెచ్చరికలు వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు సచివాలయంలోని “రియల్ టైం గవర్నెన్స్ సిస్టమ్” (కేంద్రం)లోనే ఉంటూ రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ సచివాలయాల వరకు తీసుకోవాల్సిన చర్యలపై ఇచ్చిన సూచనలు, ఆదేశాలు సత్ఫలితాలిచ్చాయన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా జారీచేసిన ఎస్ఓపీ (ప్రామాణిక విధివిధానాలు) వల్ల వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తించారని, 99.1% వరకు విధుల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్లో మంత్రి సత్యకుమార్ బుధవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు.

**కేంద్రం నుంచి ప్రధాని మోడీ పూర్తి భరోసా..** జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన సీనియర్ ఐ ఎ.ఎస్ లు, కలెక్టర్ల నుంచి సేకరించిన వివరాలను తుపాన్ తీవ్రతకు అనుగుణంగా విశ్లేషిస్తూ సీఎం తీసుకున్న చర్యలవల్ల సత్ఫలితాలు కనిపించాయని మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. జిల్లాలో మండలాల వారీగా వర్షపాతం నమోదుకు అనుగుణంగా కూడా సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలు పరిపాలనారంగంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని చాటి చెప్పాయన్నారు. రాష్ట్ర సంరక్షకుడిగా ఉన్న చంద్రబాబుతో ప్రధాని మోదీ స్వయంగా మాట్లాడడమే కాకుండా వివరాల సేకరణ కోసం పీఎం కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటరును ఏర్పాటుచేశారని తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా కూడా తనతో మాట్లాడారని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్రం భరోసా ఇచ్చిందని తెలిపారు.

**అప్రమత్తంగా వ్యవహరించిన వైద్య ఆరోగ్య శాఖ..** ప్రసవానికి దగ్గర్లో ఉన్న సుమారు 2,500 మంది గర్భిణులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. యాంటీ స్నేక్ వీనం, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్, ఇతర అత్యవసర మందులను జిల్లాల్లో అందుబాటులో ఉంచామన్నారు. మత్స్యకారులు ఉండే ప్రాంతాల్లో బోటు క్లినిక్ లను సైతం ఏర్పాటుచేశామని తెలిపారు.

## ఎవరిష్టం వచ్చినట్టు వారు చేస్తే..

## జోగిపై జగన్ ఫైర్ ..!



**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** వైసీపీలో తీవ్ర కలకలం రేగింది. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ వ్యవహారంపై ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్.. ఆగ్రహం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు.. సోమవారం జోగి రమేష్ వ్యవహరించిన తీరును జగన్ తప్పుబట్టారని తెలిసింది. కుటుంబంతో సహా ఆయన కనకదుర్గ గుడికి వెళ్లడం, అక్కడ దీపం ముట్టించి ప్రమాణం చేయడం వంటివి రాజకీయంగా వైసీపీకి ఎందుకూ పనికి రావని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు చేస్తే.. ఇంక పార్టీలో నేనెందుకు?%-% అని జగన్ కీలక సలహాదారుడుని ప్రశ్నించినట్టు సమాచారం. అంతేకాదు.జోగి నుంచి వివరణ తీసుకోవాలని కూడా కోరినట్టు చెబుతున్నారు. నకిలీ మద్యం వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న విషయం తెలిసిందే. దీనిలో కీలక సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావును పోలీసులు విచారిస్తున్నారు. అయితే.. ఆయన అరెస్టుకు ముందు విడుదల చేసిన వీడియో లో జోగిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రోత్సాహం వల్లే నకిలీ మద్యం తయారు చేశామని చెప్పారు. ఈ వ్యవహారం రాజకీయంగా వైసీపీ-టీడీపీల మధ్య దుమారం రేపింది. అంతేకాదు.. మాటల తూటాలు కూడా పేలాయి. మరోవైపు అద్దేపల్లితో జోగికి అనుబంధం ఉందంటూ.. టీడీపీ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఫొటోలు , వీడియోలు కూడా హల్చల్ చేశాయి. అనంతరం.. జోగి వివరణ ఇచ్చారు. తనకు అద్దేపల్లి నకిలీ మద్యం వ్యాపారానికి సంబంధం లేదని చెప్పారు.కానీ, టీడీపీ నాయకులు సహజంగానే విమర్శలు గుప్పించారు.

# క్షేత్రస్థాయిలో విస్తృతం గా పర్యటించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

● ప్రభుత్వం ప్రజలతో ఉందన్న బలమైన భరోసాకు శ్రీకారం ● పునరావాస కేంద్రాలలో బాధితులతో భోజనం చేసి నాణ్యత తనిఖీ





**నరసాపురం/మొగల్తూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ తీరం దాటిన నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం వేగంగా సహాయక చర్యలకు ఉపక్రమించింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల్లో నమ్మకం, ధైర్యం నింపారు. బాధితులతో భోజనం పంచుకుని నాణ్యతను తనిఖీ చేయటమే కాకుండా, వారి సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ ఒక మాతృసహజానుభూతితో వ్యవహరించారు. "మీకు పెట్టే భోజనమే నేను తింటా%ా% మీరు తినే పదార్థాలనే నేనూ భుజిస్తా. ప్రభుత్వం మీతోనే ఉంది" అని కలెక్టర్ చెప్పిన మాటలు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ప్రజలకు పూర్తి స్థాయి భరోసా కల్పించాయి. మొత్తం మీద కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యటన బాధితులకు ఆలంబనగా నిలిచింది. పరిపాలనలో సేవాతత్పరతకు నిదర్శనంగా నిలిచాయి. తొలుత నరసాపురం మండలంలోని డిజిటల్ భవన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నాగరాణి, ఆశ్రయం పొందిన వారిని ఆప్యాయంగా పలకరించి, ఏర్పాట్లను పరిశీలించారు. భోజన నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులతో కలసి భోజనం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. "ప్రజలు %-% ప్రభుత్వం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి భద్రతే మాకు ముఖ్యం. ఏ సమస్యైనా వెంటనే తెలియజేయండి, పరిష్కారం తప్పక ఉంటుంది" అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. తదుపరి వేములదీవి మత్స్యకార బాలుర బీసీ వెల్ఫేర్ స్కూల్, మొగల్తూరు కేపీ పాలెం తుఫాన్ రక్షిత భవనం పునరావాస కేంద్రాలను కూడా ఆమె పరిశీలించారు. వైద్య సిబ్బందిని అడిగి పాముకాట్లు లేదా వైరల్ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. "ఇంటి వద్దకు వెళ్లిన తర్వాత కాచిన నీరు తాగండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి" అని సూచించారు.

**సముద్రపు కోత అడ్డుకట్ట పనులపై సమీక్ష..** పెద్దమైనవాని లంక వద్ద నిర్మాణంలో ఉన్న సముద్రపు కోత అడ్డుకట్ట పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకుని, డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. "ఇది కేవలం ఒక ఇంజినీరింగ్ ప్రాజెక్టు కాదు, ప్రజల భద్రతకు గోడలాంటిది" అని కలెక్టర్ వ్యాఖ్యానించారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్..** తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిన చిన్నమైనవాని లంక, వేములదీవి కుక్కిలేరు, బియ్యపు తిప్ప గ్రామం ప్రాంతాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. రోడ్డు కోతకు గురైన ప్రదేశాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. సుమారు 1200 ఎకరాల ఆక్వా చెరువులు నీటమునిగాయని బాధితులు వివరించగా, కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కరుణానగర్ కాలనీలోకి నీరు చొచ్చుకువచ్చిన ప్రాంతాలను కూడా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు ఎందుకు వెళ్లలేదని "ముందు జాగ్రత్తే ప్రాణరక్ష" అని ఆమె స్పష్టం చేశారు.

**జిల్లా యంత్రాంగానికి ప్రశంసలు..** పర్యటనలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను కలుసుకున్న కలెక్టర్, వారి సేవలను ప్రశంసించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అభినందించారు. నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు ఐతం సత్యనారాయణ, రాజ్‌కిషోర్, అనితకుమారి, అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఎడి ఎల్.ఎన్.రాజు, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను పునరావాస కేంద్రాలను పర్యవేక్షించిన డీపీఓ



**కాకినాడ రూరల్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో రాజుల తూరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పగడాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాలను బుధవారం కాకినాడ జిల్లా పంచాయితీ అధికారి వి.రవికుమార్ సందర్శించారు. సెంటర్లలో ఉన్న తుఫాను బాధితులకు ఉదయం అల్పాహారం 300 మందికి మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, 700 మందికి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్లో ఉన్న వారికి ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. తుఫాను ప్రభావం ఇంకా 24 గంటలు ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ పి.సతీష్, సత్యారెడ్డి, డిప్యుటీ ఎంపీడీవోలు శ్రీరామ్, ఐ. శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూస్ జేఈ. మారుతి రామ్ , ఏపీవో ఎం.గణేష్ , పంచాయతీ కార్యదర్శులు నాగఫణి బాబు, టి. సత్యనారాయణ , ఎం. నాగేశ్వరరావు, ఎం. శివ , వీఆర్వో శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము తదితరులు పాల్గొన్నారు.

## మీకు అండగా మేమున్నాం ధైర్యంగా ఉండండి..

**-గూడూరు మండలంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్**



**పెడన,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గూడూరు పోసినవారిపాలెం కప్పలదొడ్డి, ఆకులమన్నాడు రామరాజుపాలెం మల్లవోలు గ్రామల లో మొంథా తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. మొంథా తుఫాన్ తీవ్రత మరియు ప్రభుత్వ ముందస్తు హెచ్చరగా ఉంటున్న కొంత మంది నిస్సహాయ కుటుంబాలకు ఆశ్రయం కల్పించి వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చుతున విషయంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రభుత్వం తరపున తక్షణమే స్పందించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. పునరావాస కేంద్రంలో నిత్యవసర చర్యలలో భాగంగ అక్కడ ఉన్నటువంటి ప్రజలను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డిసి చైర్మన్ పోతన స్వామి గోపి నాగబాబు సిరివెళ్ల శ్రీను,ఎన్ ఏ బేగ్ కొరియర్ శ్రీను,పోతన రామోజీ కట్ట మునేశ్వరరావు కునప రెడ్డి పెద్దిరాజులు ముధినేని కొండ సర్పంచ్ మహమ్మద్ రఫీ ఎజ్జు శివాజీ గంజాల గోవర్ధన్ ఓడిపోయిన శ్రీను అబ్దులా బేగ్ పూల నాగరాజు బచ్చుల రామాంజనేయులు అధికారులు పాల్గొన్నారు

## పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో



**తిరువూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తిరువూరు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాత్రి తీరం దాటదముతో రాత్రి నుండి ఎడతెరప లేకుండా కుండపోతుగా ఆకాశానికి చిల్లు పడ్డట్టుగా విస్తారంగా కురుస్తున్న వర్షం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో మాధురి పునరావస కేంద్రం లో ఉన్నవారికి అల్పాహారం వడ్డించి వారితో కూర్చుని అల్పాహారం తిన్నారు ఆమె మాట్లాడుతూ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది పునరావస కేంద్రంలో భగత్ సింగ్ కాలనీకి చెందిన లోతట్టు ప్రాంత ప్రజలను 20 కుటుంబాలను పునరావస కేంద్రానికి తరలించాము వారికి కావాల్సిన ఆహారము శానిటేషన్ అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది తిరువూరు డివిజన్ మొత్తం 36 పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు మెడికల్ క్యాంపు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది డివిజన స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసాము ఒక ఒక నెంబర్ ఏర్పాటు చేయడం జరిగింది ఆ నెంబర్ కి ఎవరు కాల్ చేసినా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారు తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చైర్మన్ సేవాలా దేవా దత్తు పాల్గొన్నారు

## రైతులను నిండా ముంచిన ముంతా తుఫాన్



**రౌతులపూడి,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలంలో ముంతా తుఫాన్ ప్రభావంతో పొట్ట మీద ఉన్న వరి పంటను నిండా ముంచింది రేపు మా పో చేతికి వచ్చే పంట మునిగిపోవడంతో అధికి వడ్డీలతో అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు మొంతా తుఫాన్ మొండి చేయి మిగిల్చింది.మండలంలో బలరామపురం, వెంకయ్యమ్మ చెరువును ఆనుకున్న పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. ఇంచుమించుగా 18 ఎకరాల ఆయకట్టు భూమి పూర్తిగా మునిగిపోవడంతో రైతుల దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ అధికారులు మునిగిపోయిన పంటపై అంచనా వేసి ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

## యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టండి-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**-మైలవరంలో డ్రైనేజీ పూడికతీత పనులు, పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**




**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని డ్రైనేజీలలో యుద్ధప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే మైలవరం పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు.మైలవరం ప్రధాన సెంటర్లో వరదనీరు నిల్వ లేకుండా చేపట్టిన డ్రైనేజీ పూడికతీత పనులు పరిశీలించారు. వరద నీరు ఎగువ నుండి వచ్చే అవకాశాలున్న చోట యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.తుఫాన్ ప్రభావంతో రహదారులపై వర్షపు నీరు చేరడంతో తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం మైలవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ ఆశ్రయం పొందుతున్న వారిని పలుకరించారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయను పరిశీలించారు.వర్షం తగ్గేవరకూ, తుఫాను ముప్పు పూర్తిగా తొలగిపోయే వరకూ పునరావాస కేంద్రాలలోనే ఉండాలని వారికి సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ఎంపీడీవో పి.అనురాధ, తహశీల్దార్ అబ్దుల్ దరియా, అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుద్ధ పనులు ప్రారంభించాం





**తిరువూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపల్ కమిషనర్ మనోజ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాత్రి తీరం దాటదముతో రాత్రి నుండి ఎడతెరప లేకుండా వర్షం పట్టణములో ఉన్న అన్ని లోతట్టు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది లోతట్టు ప్రాంత ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాము వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండాఅన్ని వసతులు కల్పించాము పట్టణంలో డ్రైనేజీలలో నీరు నివాసాల మధ్య వర్షపు నీరు నిలవ ఉండకుండా ప్రత్యేక పారిశుద్ధ పనులు చేపట్టాము గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలకు మా మున్సిపాలిటీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ పనుల్లో నిమగ్నమయ్యారు ప్రజల ఆరోగ్య భద్రతే మా బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మనోజ తెలిపారు

## మండలంలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ముంథా తుఫాన్ కారణంగా పెనుగంచిప్రోలు మండలంలో పొంగిపొర్లుతున్న పలు వాగులు,వంకలు. ముండ్లపాడు గ్రామంలోని కొత్తూరు, పాతూరు మధ్యనున్న వాగు పొంగిపొర్లతుండడంతో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు,సర్పంచ్ గూడపాటి లావణ్య,నీటి సంఘం అధ్యక్షులు గుంటుపల్లి వాసు, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గూడపాటి రవికుమార్ లు సచివాలయ సిబ్బందితో కలిసి వాగు ఉధృతని పరిశీలించారు. అలాగే పెనుగంచిప్రోలు – లింగగూడెం గ్రామాల మధ్య నున్న గండి వాగు పొంగిపొర్లు తుందటంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా తుఫాను కారణంగా వీస్తున్న గాలి కారణంగా మిర్చి ఫైర్లు నేల వాలుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## డాక్టర్ సలహా పాటించండి


**- జయ కృష్ణ హాస్పిటల్ అధినేతడాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు ఎండి జనరల్ ఫిజీషియన్**



**తిరువూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తిరువూరు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాత్రి తీరం దాటదముతో రాత్రి నుండి ఎడతెరప లేకుండా కుండపోతుగా ఆకాశానికి చిల్లు పడ్డట్టుగా విస్తారంగా కురుస్తున్న వర్షం ప్రభుత్వ ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలందరూ తరలి వెళ్లాలి ముఖ్యంగా ఇంటిలో ఉన్నవారు తడిసిన గోడలను తాకరాదు గోడలు తడిసి ఉంటే కరెంట్ షాక్ తగులుతుంది గృహిణులు విద్యుత్ సంబంధించిన పరికరాలను తడిచిన చేతితో ఆన్ చేయరాదు ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగండి వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యాధులు వచ్చినప్పుడు డాక్టర్ సలహా పాటించండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

## పంటపొలాల్లో నిల్వ ఉన్న వర్షపునీరు..

**–గాలికి రోడ్డుపై పడి పోతున్న చెట్లు....**




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని పొన్నవరం వెంకటాపురం గ్రామంలో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మిర్చి, వరి పంట సాగుచేస్తున్న భూముల్లో వర్షపునీరు నిలిచిపోయింది. మిర్చి పంట సుమారు 40 ఎకరాలు, వరిపంట 50 ఎకరాలు పైన సాగుచేస్తున్న రైతులు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు బాధిత రైతులు. బాధిత రైతుల పంటలను పరిశీలించి న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.మండలం లో తుపాను కారణంగా వీచే గాలు లకు నవాబుపేట కు వెళ్ళిదారిలో రోడ్డు పై చెట్లు పడిపోయిన కారణం గా ప్రభుత్వ అధికారులు పడిన చెట్టును తొలగించడం జరిగింది..

## తిరువూరులో పునరావాస కేంద్రల్లో సిపిఐ సమీక్ష



**తిరువూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ఇటీవల భారీ వర్షాలకు గురై నివాసాలను కోల్పోయిన బాధితుల కోసం తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఐ నాయకులు సందర్శించారు. కేంద్రాలలో త్రాగునీరు, భోజన వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి, అధికారులను ప్రశ్నించారు. పునరావాస కేంద్రాల్లో తాత్కాలికంగా ఉంటున్న వారికి జలుబు, జ్వరముతో బాధపడేవారికి అందిస్తున్న వైద్య సేవలు, మందులు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ ఉద్యోగులు పునరావాస కేంద్రాల్లో నిరంతరం పనిచేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచడాన్ని సిపిఐ నేతలు అభినందించారు. కేంద్ర పరిశీలనకు వచ్చిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అట్లూరి సింధూర గారిని సిపిఐ బృందం కలిసి, బాధితులకు దుప్పట్లు, చాపలు పంపిణీ చేయాలని సూచించారు. బాధితుల రక్షణకై నిత్యం కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న పోలీసులు, వైద్యాధికారులు, మున్సిపాలిటీ సచివాలయ సిబ్బంది అధికారులపై సిపిఐ నాయకులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, సిపిఐ తిరువూరు పట్టణ

## అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంది - సర్పంచ్ కాటూరి వరప్రసాద్





**గన్నవరం, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మ్నొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన అందర్నీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడొద్దు అని ఉంగుటూరు గ్రామ సర్పంచ్ కాటూరి వరప్రసాద్ ప్రజలకు భరోసా కల్పించారు.మ్నొంథా తుఫాను వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు,జాగ్రత్తలు చేపట్టడంతో పాటు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ,స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో గ్రామ సర్పంచ్ కాటూరి వరప్రసాద్,అడ్వకేట్ అమర్తల సోమేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది,పలువురు గ్రామ పెద్దలతో కలసి బుధవారం ఉదయం ఉంగుటూరులోని ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ వరప్రసాద్ మాట్లాడుతూ మ్నొంథా తుఫాన్ గురించి ప్రభుత్వం ముందుగానే క్షేత్రస్థాయి వరకు సమాచారం అందజేసి ప్రజా ప్రతినిధులను, అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి తుఫాను వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందుగానే వారికి తెలియజేసి అప్రమత్తం చేయడంతో ప్రజలు సురక్షితంగా ఉన్నారన్నారు.తుఫాన్ ప్రభావంతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను, సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు.తద్వారా తక్షణమే సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాల్లో అంచనాలు రూపొందించి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎవరు అధైర్య పడవద్దని తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగానికి,అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు.

# ఎడిటోరియల్

## మథించినా చుక్క వాన బొట్టు లేదుగా !

ప్రకృతిని నిలువరించడం ఎవరి తరం. అది భూగోళాన్ని మించి అండ పిండ బ్రహ్మాండాలను ఆవరించి ఉంది. దానికి శక్తి అని శాస్త్రం అన్నా భక్తిగా ఆస్తికత కొలిచినా సూపర్ పవర్ మాత్రం ఉంది అన్నది అంతా అంగీకరించే విషయం. మానవుడు తన మేధస్సులో సాంకేతికంగా అభివృద్ధి చెందాడు. కానీ అదే సమయంలో ప్రకృతిని దారికి తెచ్చుకుందామంటే అది వల్ల అయ్యే పని కానే కాదు అని అనేక సందర్భాలలో రుజువు అయింది.వానలు ఎలా కురుస్తాయి అంటే మేఘాల విచ్ఛేదనంతో అని జవాబు చెబుతారు. ఆ మేఘాలను మథిస్తే వానలు పడతాయి అన్నది ఒక టెక్నాలజీ. దానినే క్లౌడ్ సీడింగ్ గా ప్రయోగాలు చేస్తారు. ఎక్కడైతే వానలు కురవవో మేఘాల మీద ప్రయోగాలు చేసి వానలు కురిసేలా చేయాలన్నది ఒక ఆలోచన. అయితే ఇది కొన్ని సార్లు ఫలిస్తుంది, మరి కొన్ని సార్లు ఫెయిల్ అవుతుంది ఢిల్లీలో చూస్తే క్లౌడ్ సీడింగ్ కోసం చేసిన తాజా ప్రయత్నం అయితే విఫలం అయింది.ఢిల్లీని కాలుష్యం పట్టి పీడిస్తోంది. శీతాకాలం అది మరింతగా పెరిగిపోతుంది. గతసారి కంటే ఈసారి ఇంకా ఎక్కువగా ఉంది. దాంతో జనాలు అంతా నానా రకలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కాలుష్యాన్ని తగ్గించాలంటే వర్షాలు కురియాలి. అవి ఎపుడు కావలిస్తే అపుడు పడవు కాబట్టే కృత్రిమంగా కురిపించేందుకు సిద్ధపడింది ప్రభుత్వం ఏకంగా విమానాల ద్వారా పైకి వెళ్ళి సిల్వర్ అయోడైడ్ చల్లి క్లౌడ్ సీడింగ్ కి రంగం సిద్ధం చేశారు. కానీ ఒక్క చుక్క నీటి బొట్టు కూడా నేలకు జారలేదు అని అంటున్నారు.మంగళవారం చేపట్టిన ఈ ప్రయోగం విఫలం కావడానికి మేఘాలలో తేమ అధికంగా ఉండడమే కారణం అని ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మణీంద్ర అగర్వాల్ చెబుతున్నారు. అలాంటి సమయాల్లో ఫలితాలు ఇవ్వదని ఆయన ఆంటున్నారు. అయితే ప్రభుత్వం మేఘ మధనం కోసం మంగళవారం మేఘాలలో 14 మంటలను పేల్చినట్లుగా చెబుతున్నారు. ఇక బుధవారం కూడా మరోసారి క్లౌడ్ సీడింగ్ ప్రయోగం నిర్వహించనున్నారు.చుక్క వాన నీటి కోసం కోట్లలోనే ఢిల్లీ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ కృత్రిమ వర్షాలను తెచ్చేందుకు నిర్వహించిన ప్రాజెక్ట్ ఖర్చు అక్షరాల మూడు కోట్ల 21 లక్షలుగా చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ని పూణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ భారత వాతావరణ శాఖ నిపుణుల సహకారంతో నిర్వహిస్తోంది. అయినా ఒక్క నీటి చుక్క అయితే దక్కడం లేదు.

# ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ

### రహదారులపై వాహనధారులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు స్వీయ పర్యవేక్షణలో పటిష్టమైన బంధోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో వర్షాల వలన నీరు నిలిచి ఉండే రహధారులను మరియు రోడ్లను గుర్తించి ఆయా ప్రదేశాలలో ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా చేసుకుని అన్నీ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వాగులు వంకలు పొంగి రోడ్ల మీదకు నీరు ప్రవహిస్తున్న క్రమంలో ఆ రోడ్ల మీద వాహనదారులు ప్రయాణం చేయకుండా తగు చర్యలు తీసుకుంటూ ప్లకార్డులు మరియు బ్యానర్లను ఏర్పాటు చేసి ఆ రోడ్లను బ్లాక్ చేసి ప్రత్యానామ మార్గాల ద్వారా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. కురిసిన వర్షాలకు రోడ్లపై నిలిచిన నీరు వలన వాహనధారులు ఇబ్బందులను పడకుండా ఉండేందుకు పోలీసు అదికారులు మరియు సిబ్బంది ఆయా ప్రదేశాలలో ప్లకార్డుల ద్వారా, బ్యానర్ల ద్వారా మరియు మైకుల ద్వారా సమాచారం అంధిస్తూ వారి ప్రయాణాన్ని సులభతరం చేసినారు మరియు మోటర్ల ద్వారా త్వరితగతిన నిలిచిన నీరును తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం ట్రాఫిక్ రాద్దీని పర్యవేక్షిస్తూ ఎక్కడా ప్రమాదాలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# కలం చెప్పిన సూక్తులు



అక్షరాల సాక్షిగా
అధిగమించు ఒత్తిళ్ళు
మనిషితనం మాలగా
తుడువాలోయ్! కన్నీళ్లు
అందరితో మంచిగా
బ్రతకాలోయ్! మనిషిగా
విజ్ఞానమే మెండుగా
ఉంటే నీకు అండగా
మనసును ఉంచు కుదురుగా
గెలుపు ఇక నీదేగా
మమతను పంచు విరివిగా
ఎద ఎదలో నీవేగా
సాయం చేసి వీక్షించు
విజ్ఞానాన్ని శోధించు
లోకమే దాసోహము
విజయాలే నీ సొంతము

-గద్వాల సోమన్న

ఎమ్మిగనూరు,సెల్:99664145 80.

# నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టిన మాజీ మంత్రి వెలంపల్లి

● నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన వెలంపల్లి ● వేసవి కాలంలో కాలువలలో సిల్ట్ తీసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు ● నీట మునిగిన ఇళ్లకు నష్ట పరియారం ప్రకటించాలి ● నీట మునిగిన ఇళ్లను సమగ్ర సర్వే చెయ్యాలి - వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తుఫాన్ వల్ల విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నీట మునిగిన ప్రాంతాలలో మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు బుధవారం ఉదయం సుడిగాలి పర్యటన చేశారు.ఆయా ప్రాంతాలలో పర్యటించిన వెలంపల్లి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకొని నగర పాలక సంస్థ కమిషనర్,ఆర్డివో తదితర ఉన్నత అధికారులనతో మాట్లాడి స్థానిక సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వేసవి కాలంలో కాలువలలో సిల్ట్ కనుక తీసుంటే ఇల్లులు నీట మునిగేవి కాదన్నారు.నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు నష్ట పరియారం ప్రకటించాలని ప్రభ్యుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలు అప్రమత్తం అయినా సరే ఇబ్బందులు తప్పలేదన్నారు.కొద్దిపాటి వర్షానికి ఇళ్లలోకి నీరు రావటం అంటే పాలకుల నిర్లక్ష్యం అని అన్నారు.నియోజకవర్గంలో హెచ్ బి కాలనీ,ఊర్మిళ నగర్,రోటరీ నగర్, ప్రియదర్శిని కాలనీ తదితర ప్రాంతాలలో ఉన్న ఇల్లు నీట మీనింగినట్లు తెలిపారు.అధికారులు ఆయా ప్రాంతాల్లో సమగ్ర సర్వే చేసి వారికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దుకాణాలను కూడా బలవంతం కట్టించేయడం హేయమన్నారు.రోజువారీ కూలీలను కూడా హింసించిడం సబబు కాదన్నారు.కొందరు అధికారులు అత్యుత్సహం ప్రదర్శించరన్నారు.నీట మునిగిన ఇళ్లలో వాటర్స్ నగర పాలక సంస్థ అధికారులు త్వరితగతిన తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట పోలీసుల అప్రమత్తం విలువ రెండు ప్రాణాలు

● కొత్తపేట పోలీసుల చొరవతో దక్కిన వృద్ధ దంపతులు ప్రాణాలు
● సి పి ప్రసంశల అందుకున్న కొత్తపేట పోలీసులు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తుఫాను ప్రభావంతో ఎవ్వరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చూడాలని పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలు తూ చా తప్పకుండా అమలుకు చేసిన కొత్తపేట పోలీసులు ఇద్దరు వృద్ధ దంపతులు ప్రాణాలు కాపాడారు. నగరంలో అటు పోలీసులు ఇటు నగర వాసులు ఔరా...అంటూ అచ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్న ఈ సంఘటన పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని కొండప్రాతంలో సుమారు 200 మెట్లు ఎత్తులో శిథిలావస్థకు చేరిన ఓ ఇంట్లో ఓ వృద్ధ దంపతులు నివాసం వుంటున్నారు. వారు శ్రీ కనకదుర్గమ్మ వారి భవానీ మాల ధరంచి అదే ఇంట్లో పీఠం పెట్టి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఐతే తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించే క్రమంలో ఆ దంపతులను కూడా అక్కడనుండి తరలించడానికి పోలీసులు యత్నించగా వారు సచేమిరా అంటూ ...తాము పీఠాన్ని వదిలి వచ్చేది లేదని చెప్పగా సి ఐ కొండలరావు, ఆయన సిబ్బంది వారికి పరిస్థితి వివరించారు. అక్కడనుండి తరలించారు. అదేఇల్లు బుధవారం కుప్ప కూలింది. పోలీసులు 200 మెట్లు ఎక్కబోతూ బద్ధకించినా.... ఆ వృద్ధుల మాటలు గౌరవించి వారిని అక్కడే వదిలేసినా. ఆ దంపతులు ఆ ఇంటి శిధిలాల కింద సజీవ సమాధి అయ్యేవారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనరేట్ విజయవాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి %-% మానవత్వం గెలిచిన సంఘటన నేడు నగరంలో చర్చనీయాంశంగా మారింది. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రత కోసం విజయవాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు అధికారులు తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలను పరిశీలించి, పాడైపోయిన, ఎప్పుడైనా కూలిపోయే భవనాలను గుర్తించి, అందులో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు కనుకే నేడు పోలీసులు హీరోలైయ్యారు. నిన్న ఖాళీ చేయించిన ఆ భవనాల్లో ఒకటి వర్షం కారణంగా బుధవారం కూలిపోయింది. కానీ, అదృష్టవశాత్తూ ూ ప్రజలను ముందుగా తరలించడం వల్ల ప్రాణనష్టం ఏదీ జరగలేదు. ఈ అప్రమత్తత, ప్రజల పట్ల చూపిన బాధ్యతా భావం, మరియు సమయానికి తీసుకున్న నిర్ణయం కారణంగాపోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ని మరియు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....."ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీసుల అత్యంత పవిత్రమైన కర్తవ్యం.2 టౌన్ పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత, త్యాగం, మరియు సేవా మనసు ప్రతి అధికారికి ప్రేరణగా నిలుస్తుందన్నారు.ప్రజలందరూ ఈ సేవా భావానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు."సమయానికి చర్య తీసుకున్న పోలీసులే ూ ప్రజల ప్రాణ రక్షకులు. అని విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ కూడా హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు లేకుండా చర్యలు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు లేకుండా చర్యల తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్, లయోలా కాలేజ్ రోడ్, జమ్మి చెట్టు సెంటర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ రోడ్, ఏలూరు రోడ్, బస్టాండ్ నేషనల్ హైవే, భారతి నగర్, ఫార్చ్యూన్ మురళి పార్క్ రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షపు నీటి నిల్వలను ఎక్కడ నిలవకుండా ఎయిర్ టెక్ మిషిన్లు, గల్ఫర్ లతో ఎప్పటికప్పుడు తొలగించాలని, మొన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ రోడ్డుపైన నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చౌకింగ్ పాయింట్లు, ఫ్లోటింగ్ గార్బేజ్ లను అవుట్ఫాల్ట్ డ్రైనలలో ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. తన పర్యటనలో డోర్నకల్ రోడ్డు, అలీ బైక్ స్ట్రీట్ గవర్నర్పేట, బస్టాండ్కు వెళ్లే జాతీయ రహదారి వద్ద గల యం. హోటల్, భారతి నగర్ మరియు ఫార్చ్యూన్ మురళి పార్క్ వద్ద రహదారుల పైన పడిపోయిన వృక్షాలను గమనించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే వృక్షాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. నగరం మొత్తం ప్రత్యేక బృందాలతో తుఫాను ఈదురుగాలుల వల్ల పడిపోయిన వృక్షాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. తదుపరి గులాబీ తోటలో ఉన్న అన్న క్యాంటీన్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుఫాను నేపథ్యంలో అన్న క్యాంటీన్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, అందుకు తగ్గట్టుగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏమైనా మరమ్మతులు వచ్చినచో వెనువెంటనే వాటిని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయం గాలి గోపురం పై విరుచుకు పడ్డ చెట్లు

### సకాలంలో స్పందించిన విద్యుత్తు శాఖ అధికారులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజనులో భీమనవారి పేట కొండవాలు ప్రాంతంలో ఉన్న దేవాలయం గాలి గోపురంపై కొండవాలు చెట్లు కొమ్మలు బుధవారం విరుచుకుపడ్డాయి.ఇటవల కురుస్తున్న వర్షాలలో భాగంగా మిల్ ప్రాజెక్ట్ భీమన వారిపేట వద్ద వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థాన గాలి గోపురం పై భాగాన ఉన్నటువంటి చెట్లు గాలివాళ్ళకి పడిపోవడంతో 33 కెవి కరెంటు లైన్ వైరు గాలి గోపురం పై పడ్డాయి. పూజారులు విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ, ఏ డి సిబ్బంది చెట్లను నరికి వైర్లను సరి చేశారు

# ప్రజల క్షేమమే ప్రథమ ధేయం

● తుఫాను భద్రత చర్యలుగా 41 పునరావాస కేంద్రాలు
● వర్షాలు కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలందరికీ కార్పొరేషన్ అండగా ఉంటుంది
● విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొండ ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారి కోసం విజయవాడ నగర వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల్లో మొత్తం 41 పునరావాస కేంద్రాలన ఏర్పాటు చేశామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం లెక్కల ప్రకారం, మూడు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 349 మంది ప్రజలు పునరావాస కేంద్రాలలో బస చేస్తున్నారని, బుధవారం ఉదయం మేయర్ మీడియా తో అన్నారు . వర్షాలు కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలందరికీ కార్పొరేషన్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.మొంథ తుఫాన్ కారణంగా విజయవాడ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, వారి కోసం నగరపాలక సంస్థ తరఫున విస్తృత స్థాయిలో పునరావాస చర్యలు చేపట్టామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి వెల్లడించారు. కొండ ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారి కోసం విజయవాడ నగర వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల్లో మొత్తం 41 పునరావాస కేంద్రాలన ఏర్పాటు చేశామని మేయర్ తెలిపారు. సర్కిల్-1 పరిధిలో 15, సర్కిల్-2 పరిధిలో 16, సర్కిల్-3 పరిధిలో 10 కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఈ కేంద్రాలలో ప్రజలకు పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు తో పాటు, వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంచామని, డీఎంహెచ్‌వో ద్వారా వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సహాయం అందిస్తున్నామని వివరించారు. ప్రతిరోజు ఎంతో మంది నిరాశ్రయులైన ప్రజలు ఈ కేంద్రాలకు వచ్చి, కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారని, కొంతమంది భోజనం చేసి వారి బంధువుల ఇళ్లకు వెళ్తుంటే, మరికొంతమంది ఆ సెంటర్లలోనే ఉంటున్నారని మేయర్ తెలిపారు. బుధవారం బుధవారం లెక్కల ప్రకారం, మూడు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 349 మంది ప్రజలు పునరావాస కేంద్రాలలో బస చేస్తున్నారని మేయర్ పేర్కొన్నారు. సర్కిల్-1 లో 178 మంది, సర్కిల్-2 లో 115 మంది, సర్కిల్-3 లో 53 మంది ఉంటున్నట్లు లెక్కలు తెలియజేశారు. ఇబ్బందులు పడుతున్న ప్రజలందరికీ కార్పొరేషన్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

# పునరావాస కేంద్రానికి కొండ రాళ్లు దొర్లిపడ్డ ప్రాంతవాసుల తరలింపు

### కొండ ప్రాంత బాధితులకు అండగా నిలిచిన టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 45 డివిజన్ లోని కబేళ ఫ్లైఓవర్ వద్ద ఉన్న బీపీటీ చర్చ్ కొండ ప్రాంతంలో కొండ రాళ్ళు దొర్లి పడిన నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న కొన్ని కుటుంబాల వారిని స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ ,అధికారులు బుధవారం భాష్యం స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా మైలవరపు కృష్ణ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్లోని కొండప్రాంతాల్లో కొండ రాళ్లు దొర్లిపడిన సంఘటనల నేపథ్యంలో ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా రోటరీ నగర్, ఏకలవ్య నగర్, కబేళా తదితర పల్లపు ప్రాంతాలను నగరపాలక సంస్థ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. వర్షపునీరు కాలువల ద్వారా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. సొరంగం వద్ద ఉన్న కొండ ప్రాంతం వద్ద కూడా ప్రజలను అప్రమత్తం చేసినట్లు కృష్ణ వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేనిచిన్ని ,పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో డివిజన్లో తుఫాను సహాయక చర్యలను ప్రారంభించడం జరిగిందన్నారు. 45 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య డివిజన్లోని పరిస్థితిని అనుక్షణం తెలుసుకుంటూ అధికారులతో సంప్రదింపులు చేస్తూ పరిస్థితిని చక్కదిద్దుతున్నారని కృష్ణ వివరించారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న చోట్ల నివసిస్తున్న ప్రజలు ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, వసతి తదితర సదుపాయాలను కల్పించినట్లు ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు.

# 5000 వేల మందికి పునరావాసం కల్పించాం

### ఎలాంటి ప్రాణ నష్టం, జంతు నష్టం జరగలేదు- జిల్లా కలెక్టర్



**కోడూరు, అక్టోబర్29 (వార్తా ప్రభ) :**కోడూరు మండలంలో ఏర్పాటు చేసిన ఐదు పునరావాస కేంద్రాలలో 5000 మందిని సురక్షిత పరిచినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. తీర ప్రాంత గ్రామాలైన రామకృష్ణాపురం, ఊటగుండం, ఇరాలి,బసవవానిపాలెం ,హంసలదీవి పాలకాయ తిప్ప, చింత కోళ్ల ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించామన్నారు.తుఫాన్ విపత్తు కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, జంతు నష్టం జరగలేదని స్పష్టం చేశారు.రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ విపత్తు నిర్వహణ శాఖ అధికారులు పని తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

# తుఫాన్ ప్రభావంతో స్తంభించిన జనజీవనం.

## విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నీటి కొరత.

**మచిలీపట్నం అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాను మంగళవారం అర్ధరాత్రి తీరం దాటింది. తుఫాను తీరం దాటే సమయంలో మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో ఈదురు గాలులు విధ్వంసం సృష్టించాయి. ఈదురు గాలుల బీపత్సానికి పెద్ద పెద్ద వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మచిలీపట్నం తుఫాన్ తాకిడి పెద్దగా లేకపోవడంతో వర్షపాతం నమోదు కాలేదు.తుఫాన్ తీరం దాటే సమయం లో మాత్రం ఈదురు గాలులు నగరంను, పరిసర ప్రాంతాలను హోరెత్తించాయి. తుఫాన్ సృష్టించిన ఈదురు గాలులకు జనజీవనం స్తంభించింది. తుఫాన్ మచిలీపట్నం తీరంను తాకనప్పటికీ జనజీవనం ఎందుకు స్తంభించిందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. తుఫాను ప్రభావం తో వీచిన ఈదురు గాలులకు చెట్లు నేలకొరిగి విద్యుత్తు స్తంభాలపై పడి కరెంటు తీగలు తెగటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మరోవైపు ప్రభుత్వం తుఫాను ప్రాంతాలలో విద్యుత్ వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని ముందస్తు జాగ్రత్త కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. తుఫాను అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది పనులు పునరుద్ధరణ చేయడంలో ఆలస్యం చేస్తున్నారు . దీనికి కారణం విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత కావచ్చు. మరి ఏదైనా కావచ్చు. విద్యుత్ శాఖ మంత్రి మచిలీపట్నం పర్యటించి యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేసి సాయంత్రం లోగా విద్యుత్ సరఫరాని పూర్తిస్థాయిలో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగానేటి నగర జీవితంలో కరెంట్ ఒక భాగమయ్యింది. ప్రతి పనికి విద్యుత్తును వాడటం పరిపాటిగా మారింది. సెల్ఫోన్ చార్జింగ్ దగ్గర నుండి గృహ వినియోగం వరకు ప్రతిదీ విద్యుత్ తో ముడిపడి ఉంది. ప్రధాన అవసరమైన నీటి కోసం ప్రతి ఒక్కరూ విద్యుత్ మోటర్లపై ఆధారపడి ఉన్నారు. గ్రామీణ ప్రాంతం మాదిరిగా నీటి అవసరాలకోసం నగరం లో బోరు బావులు,



సరస్సులు, చెరువులు, కాలువలు మచిలీపట్నం నగరంలో లేవు. ఈ సదుపాయం మచిలీపట్నం మండల ప్రాంతాలలో లేవు. మచిలీపట్నం లో నీటి కోసం ప్రతి ఒక్కరూ విద్యుత్తు మోటార్లపైన ఆధారపడ్డారు. తుఫాను ప్రభావంతో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు అవసరాలకు నీటిని నిల్వ చేసుకున్న 24 గంటలు గడవటం తో నీరు కొరత ఏర్పడింది. మంచినీటి కొరత నగర వాసులను తీవ్రంగా వేధిస్తోంది. మినరల్ వాటర్ కోసం వాటర్ ప్లాంట్లకు వెళితే విద్యుత్ లేక వాటర్ ప్లాంటులు సైతం మంచి నీరు లేకపోవడం ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. అలానే ప్రజల అవసరాల వినియోగం కోసం కనీసం ఉప్పు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇది నగరం లో 50 డివిజన్లలో కొనసాగుతుంది. విద్యుత్ పునరుద్ధరించడం వలన కొన్ని డివిజన్లో ప్రస్తుతం ఈ కొరత లేదు. అయితే మరికొన్ని డివిజన్లో నీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. మోటర్ల పై ఆధారపడిన ప్రజలు వాష్ రూమ్ లకు ఉపయోగించడానికి నీరు లేక తీవ్ర అసహనం వ్యక్తం



చేస్తున్నారు.. ఇంటిలో వంటకు, పాత్రలు శుభ్రం చేయడానికి, వాడుకోవడానికి ఇలా ప్రతిదానికోసం నీటిపై ఆధారపడ్డారు. అధికారులు విద్యుత్ లేకపోవటంతో నీటి అవసరాల కోసం ప్రజలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేయడంలో ప్రత్యేకమైన ఏర్పాటు చేయలేదు.గృహ వినియోగం కు వాడుక నీరు ,మంచినీటి కోసం డివిజన్ ఇన్చార్జులు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేయకపోవడం తో నగరవాసులు మరిన్ని అగచాట్లు పడుతున్నారు. నీరు లేక రోజువారీ కార్యక్రమాలు నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించింది. తుఫాను విధ్వంసం సృష్టించనప్పటికీ ఈదురు గాలులు సృష్టించిన విద్యుత్ స్తంభాల విధ్వంసానికి జనజీవనం స్తంభించింది అనడంలో సందేహమే లేదు. తుఫాను తీరం దాటి 24 గంటలు గడుస్తున్న విద్యుత్ పునరుద్ధించకపోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేసి బుధవారం సాయంత్రం లోగా విద్యుత్ సరఫరాను అందించవలసి ఉంది. లేకపోతే ప్రజలు మరింత అసహనానికి గురయ్యాయే అవకాశం ఉంది.

## లెవెన్ కేవీ విద్యుత్ లైన్లకు మరమ్మతులు...



**గుడ్లవల్లేరు:అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుపానుకు మరమ్మతులకు గురైన లెవెన్ కేవీ విద్యుత్ లైన్లతో పాటు గుడ్లవల్లేరు పంచాయితి వద్ద ట్రాన్స్ఫారమ్పై చెట్టు పడితే సిబ్బంది రిపేర్లు చేశారు. గుడ్లవల్లేరు మెయిన్ సెంటర్లో విద్యుత్ లైన్లతో పాటు స్తంభాలను విద్యుత్ సిబ్బంది ఏర్పాటు చేశారు. దీనితో 5గంటల పాటు విద్యుత్ సరఫరాకు స్థానికంగా అనుకోని అవరోధం ఏర్పడింది. తుపానుకు ఎలాంటి అవరోధం లేకుండా ఎప్పటికపుడు విద్యుత్ను అందించేందుకు మరమ్మతులను త్వరితగతిన చేయిస్తున్నట్లు ఈఈ జి.బి.శ్రీనివాసరరావు తెలిపారు.

## తుఫాను ప్రభావంతో కూలిన గోడ తప్పిన ప్రమాదం.

**మచిలీపట్నం అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం లో బుధవారం తుఫాను అనంతరం యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించడం తోపాటు కూలిన చెట్లను తొలగించే పనులను వేగవంతం చేశారు. మంగళవారం రాత్రి తుఫాను గాలులు బీభత్సం సృష్టించాయి. నగరంలో వీచిన ఈదురు గాలులకు 10వ డివిజన్ జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న 33 కెపిహెచ్ విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చిలకలపూడి ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ,ట్రాన్స్ఫారంలకు నష్టం వాటిల్లింది. నగరం లో పలు చోట్ల వృక్షాలు నేలకూలాయి. మచిలీపట్నం శివారు ప్రాంతంలో మంగినపూడి బీచ్ రోడ్ లో సైతం మానులు రోడ్లపై విరిగిపడ్డాయి. మచిలీపట్నంలో తుఫాను ప్రభావం వల్ల వర్షపాతం నమోదు కాలేదు. ఈదురు గాలులు మాత్రం నగరాన్ని హోరెత్తించాయి. ఈదురు గాలులకు పూరి గుడిసెలు నేలమట్టమయ్యాయి. సిమెంట్ గోడలు సైతం గాలుల హోరుకు విరిగిపడ్డాయి. 9వ డివిజన్ లక్ష్మీ టాకీస్ సెంటర్లో ఈదురు గాలులకు ఓ ఇంటి గోడ విరిగి బారులో పడ్డాయి. ఆ సమయంలో తుఫాన్ ప్రభావంతో పోలీసులు బారును మూసి వేయడంతో పెను



ప్రమాదం తప్పింది. గాలుల తీవ్రతకు హోర్డింగ్ లు, బ్యానర్లు చెట్ల కొమ్మలు చెల్లాచెదురుగా పడ్డాయి. తుఫాను గండం మచిలీపట్నం కు తప్పడంతో అందరూ ఒక్కసారిగా పెను ప్రమాదం నుండి బయటపడ్డారు. ఐతే తుఫాను తీవ్రతకు వీచిన పెనుగాలులకు ధ్వంసమైన వాటిని పునరుద్ధరణ పనిలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు నిమగ్నమై ఉన్నారు..

## మొంథా తుఫాను" తీవ్రతతో ముస్తాబాద గ్రామంలో వరిపంటకు భారీ నష్టం

***తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటపొలాలను***
***క్షేత్రస్థాయిలో పరిశీలించిన టిడిపి నాయకులు***
***ఇది పెను విపత్తు...రైతులకు తీవ్ర నష్టం జరిగింది***
***గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్***





**గన్నవరం, అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామంలో "మొంథా తుఫాను" కారణంగా వ్యవసాయ వరిపంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈరోజు మధ్యాహ్నం గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్ స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలమేరకు స్థానిక టీడీపీ నాయకులు మరియు రైతులతో కలసి దెబ్బతిన్న వరి పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారి దృష్టికి తెలియజేశారు, స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నట్లు తెలుపుతూ నష్టం యొక్క అంచనా వివరాలు ప్రభుత్వం దృష్టికి తెలిపేందుకు పూర్తి నివేదిక తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నష్ట అంచనా నివేదికలు తయారు చేసి ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. "మొంథా తుఫాను" తీవ్రత ముస్తాబాద గ్రామంలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు అండగా నిలుస్తామని ఎవ్వరు అధైర్య పడొద్దని రైతులకు భరోసా కల్పించారు.దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిన వారిలో గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, క్లస్టర్ కన్వీనర్ అన్నే హరికృష్ణ, రైతు సంఘం నాయకులు పాలడుగు రత్నారావు, నీటి సంఘం అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు మరియు స్థానిక రైతులు ఉన్నారు.

## రేయింబవళ్లు ఆన్ డ్యూటీలో అధికారబృందం



**విస్సన్నపేట అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా రక్షణ లక్ష్యంగా తుఫాన్ ఆదేశాలు వచ్చిన నాటినుండి అస్త్ర శాస్త్రాలను అమ్ములపొదిలో నింపుకున్న సర్వ సైన్యాధ్యక్షుల వలె అధికారులు ఏ నష్టం జరగకుండా ప్రజలను కంటికి రెప్పలా కాపాడటంలో విజయం సాధించారు. విద్య వైద్య రెవెన్యూ మండల ప్రజా పరిషత్ పోలీస్ ఫైర్ తదితర శాఖల అధికారులు మరియు సిబ్బంది అందించిన సేవలకు సర్వత్ర అభినందనలు తెలియజేస్తున్నారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి గ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కుమార్ తుఫాన్ వలన అధిక వర్షపు నీరు నిలవకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంటు రోగాలు ప్రబలకుండా ప్రత్యక్షంగా పనులు చేయించడం జరుగుతుంది.

## కొండ ప్రాంత నివాసితులకు శాశ్వత పరిష్కారం చూపాలి.

**● రిటైనింగ్ వాల్స్ , డ్రైనేజీ వ్యవస్థలను పటిష్టంగా నిర్మించాలి. ● తుఫాన్ తో నష్టపోయిన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి.. ● 50వ డివిజన్ కూలిపోయిన ఇల్లును పరిశీలించిన జి. కోటేశ్వరరావు ..**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కొండప్రాంతాలపై ప్రభావం చూపుతున్నాయని, దీంతో నివాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు. నగరంలోని 50వ డివిజన్ ఒడుగు వారి వీధి కొండ ప్రాంతంలో చెక్క వీరమ్మ ఇల్లు (డోర్ నెంబర్ 6-13/2,19/2) పూర్తిగా ధ్వంసం అయ్యి ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం తెలుసుకున్న జి. కోటేశ్వరరావు బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా అధికారులు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండా ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు . పాటించాలని అధికారులు సూచించారు. ఇలాంటి విపత్తులకు నష్టం వాటిల్లకుండా కొండప్రాంతాల్లో శాశ్వత రక్షణకు రిటైనింగ్ వాల్స్ ను పటిష్టంగా నిర్మించాలని వర్షపు నీరు వేగంగా, సురక్షితంగా దిగువకు చేరేలా డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షం నీరు కొండలపై నిల్వ ఉండకుండా సక్రమంగా మళ్లించే సదుపాయాలు కల్పిస్తే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. నగర పాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పటిష్టమైన , శాశ్వత చర్యు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరంగా వంగిన చెట్లను తొలగించడం ల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చన్నారు. వర్షాకాలానికి ముందే ఇలాంటి ముందస్తు చర్యలు చేపడితే తుఫాను సమయంలో నష్టం గణనీయంగా తగ్గుతుందని సూచించారు. ఆపద ఎదురైన తర్వాత కంటే, ముందస్తు నివారణే మేలు అన్న భావనతో అధికారులు పని చేయాలని కోరారు. ఈ క్రమంలో ప్రమాదభరిత కొండ ప్రాంతాలపై తక్షణ సర్వే నిర్వహించి, యూనిట్ లేదా క్లస్టర్ స్థాయిలో రక్షణ కవచం లాంటి నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాలతో ఇప్పటికే నష్టపోయిన కుటుంబాలకు డిజాస్టర్ రిలీఫ్ నిధుల నుంచి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు . దెబ్బతిన్న ఇళ్లు, పూర్తిగా కూలిన వారికి పునర్నిర్మాణ సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, గుర్తుర్తి రామకృష్ణ, లంకె సాయి, సమితి విష్ణు, ఒడుగు శ్రీనివాసరావు, వాతాడి వెంకటరమణ, పీత శేఖర్, స్థానిక పార్టీ నాయకులు ఉన్నారు.

## చైర్మన్ ముస్తాక్ అహ్మద్ ను కలిసిన డైరెక్టర్ సల్మా షిరీన్



**చేజర్ల అక్టోబర్ 29 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ బోర్డ్ మీటింగ్ ఏపిఎస్ఎమ్ఎఫ్సి చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షతన బుధవారం విజయవాడలోని మినర్వ గ్రాండ్ హోటల్ నందు జరిగినది.ఈ కార్యక్రమంలో బోర్డు మీటింగ్ లో చేజర్ల మండలానికి చెందిన ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి షేక్.సల్మా షిరీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసి షాలువా కప్పి సత్కరించడం జరిగినది.ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఈ విధమైన అవకాశాన్ని కల్పించినందుకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆమె పేర్కొన్నారు.అలాగే కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ పాల్గొని పుష్పగుచ్ఛం అందజేశారు.

## దాతృత్వాన్ని చాటుకున్న వీఆర్వో సునీల్ కుమార్



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 29(వార్తాప్రభ)**ముంథా తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన నాలుగు నిరుపేద కుటుంబాలు ( ఎరుకుల) వీరవల్లి వీఆర్వో సునీల్ కుమార్ 25 కిలోల సన్న బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.. తుపాను హెచ్చరికల నేపథ్యంలో చెరువు గట్టు పై నివాసం ఉంటున్న వీరవల్లి జడ్పీ హైస్కూల్ తరలించారు.. వీరి కుటుంబ జీవన పరిస్థితి దుర్భరంగా ఉండి అందులోనూ పసిబిడ్డలు ఉండటం చూసి సునీల్ కుమార్ చెల్లించిపోయి వీరికి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు.

## మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు.

### కామినేని అభిమానులు ఓగిరాల శ్రీకాంత్, సదర్ల సూరి సహకారంతో




**కైకలూరు అక్టోబర్ 29 (వార్తా ప్రభ)** కైకలూరు మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి కైకలూరు నియోజకవర్గంలోని కామినేని అభిమానులు, టిడిపి నాయకులు ఓగిరాల శ్రీకాంత్ సహకారంతో సదర్ల సూరి రెండవ రోజున కూడా భోజనాన్ని, ఏర్పాటు చేశారు. మంగళవారం భోజనం మరియు సాయంత్రం స్నాక్స్"టీ"ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈరోజు భోజన ఏర్పాట్లు చేశారు.తుఫాన్ కారణంగా అనేక ప్రాంతాల్లో పరిస్థితులు క్లిష్టంగా మారిన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది.తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారని, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు ఓగిరాల శ్రీకాంత్ తెలిపారు. ప్రజల సేవలో నిత్యం ముందుండే పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతాభావంతో భోజనం ఏర్పాటు చేయడం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది.

## మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**కైకలూరు, అక్టోబర్ 29 (వార్తా ప్రభ)** మొంథా తుఫాన్ ప్రభావంతో గూడు కోల్పోయిన బాధితులను ఆదుకునే ప్రయత్నంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ రోజు భైరవపట్నం హైస్కూల్ మరియు కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ,తుఫాన్ కారణంగా భారీ గాలులు వీచి గృహాలు దెబ్బతిన్న ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారని, వారు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, తాగునీటి వంటి సౌకర్యాలు సమయానికి అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఇకపుడు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వంతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు మానవత్వం ప్రదర్శిస్తూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బాధితుల పట్ల ప్రతి ఒక్కరూ సహానుభూతితో వ్యవహరించాలని కామినేని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

### - గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొందా తుపాను కారణంగా మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో విరిగిపోయిన చెట్టు తొలగింపు , మరమ్మత్తు పనులలో గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎక్కడెక్కడ చెట్లు, కరెంటు స్తంభాలు పడిపోయినయో వాటిని తక్షణమే తొలగించి ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా కృష్ణాజిల్లాలో మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం త్వరితగతిన గుర్తించి వారికి సరైన సమయంలో సహాయం చేయాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సుబ్బయ్య దాస్, సెక్రెటరీ శ్రీ హరి, దివి మహేష్, చెక్క ఏడుకొండలు, పీత రాము, జొన్నల నాగమల్లేశ్వర రావు, జొన్నల రామాంజనేయులు, వంకా కాశీ, మోపిదేవి కృష్ణ, సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానాల జీర్ణోద్ధరణకు విరాళాలు...



**గుడ్లవల్లేరు:అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులకు పలువురు దాతల నుంచి విరాళాలు బుధవారం వచ్చాయి. గళ్లా వీరాంజనేయులు రూ.5,116, చెరుకూరి కష్ణ రూ.20వేలు, కేశన వెంకట రామ వరప్రసాద్ స్మారకార్ధం రూ.10,116, మురారి రామస్వామి రూ.1,116, తుళ్లూరి వెంకటేశ్వరరావు స్మారకార్ధం కుమారుడు సూర్యనారాయణ రూ.25,116 విరాళాల్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్ వల్లభనేని కష్ణప్రసాద్(నాని), దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం..నేలకూలిన పత్తి చెట్లు

## కవులూరులో కన్నీరు మున్నీరవుతున్న రైతులు

**భగవంతుడా...! గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మా పంటలన్నీ నాశనమవు తున్నాయి. ఎంతో కష్టపడి వేసిన పత్తి పంట నేలమట్టం అయ్యింది. చేసిన అప్పులు అలానే ఉన్నాయి.మళ్లీ అప్పుల పాలవుతాం...ఎంత దురదృష్టం ఇది.ఇంకెప్పుడూ......ఈ రైతు.. బాగుపడేది. ఇకనైనా కరుణించు దేవుడా...! అని పత్తి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.**





**జి.కొండూరు: అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాను పత్తి రైతులపై తీవ్ర ప్రభావం పడింది.అకాల వర్షాలతో పత్తి రైతులు నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చి నాటికి మొంథా తుఫాను సృష్టించిన బీభత్సానికి పత్తి పంటలు చాలా వరకు తుడిచిపెట్టుకు పోయాయి. చేతికొచ్చిన పంట నేలపాలయ్యిందే అంటూ పత్తి రైతులు కంటతడి పెడుతున్నారు. పంట చేతికొచ్చిందిలే పంట అమ్మి అప్పులు తీరుద్దామని ఆశగా ఉన్న రైతులలో మొంథా తుఫాను నిరాశ మిగిల్చింది.ప్రకృతి విలయతాండవం రైతులను కోల్కోలేని దెబ్బతీసింది.మండలంలోని కవులూరు, గడ్డమణుగు లోయ, వెంకటాపురం, చెవుటూరు, ఆత్కూరు,తదితర గ్రామాలలో వందల ఎకరాల లో పత్తి పంట నేలకొరిగింది.కొన్ని చోట్ల పత్తిలో మొలకలు వస్తున్నాయి.పత్తి కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మొదటి దశలో తీసిన పత్తికి సరైన గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నా రు. ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతులు వేడుకుంటున్నారు.

# కట్టుబడిపాలెం లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## "వార్తా ప్రభా" కథనానికి స్పందన







**జి.కొండూరు అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. బుధవారం వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన ఆర్ అండ్ బి రోడ్డుపై గేదెలను కట్టేసినా... పట్టించుకోరా...? కథనానికి గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించిన పారిశుధ్య పనులు ముమ్మారం చేశారు.ముఖ్యంగా గ్రామం లో డ్రైనేజీలలో చెత్తను తొలగిస్తున్నారు.రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.కార్యదర్శి రామచంద్రరావు దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. తడి చెత్త -పొడి చెత్తను సేకరించడం, నీటి నిల్వలు లేకుండా చూడటం, దోమల మందు పిచికారి బ్లీచింగ్ వెదజల్లించడం వంటి శానిటేషన్ పనులు జరుగుతున్నాయి.

**రోడ్లపై గేదెలు కట్టేస్తున్నవారికి నోటీసులు ఇచ్చాం : రామచంద్రరావు** రహదారులపై గేదలు కట్టేస్తున్న వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశాం.కట్టుబడిపాలెం వద్ద నేషనల్ హైవే నుంచి కవులూరు వెళ్లే ప్రధాన రహదారికి రెండువైపులా ఆక్రమణలను తొలగించే విషయమై విజయవాడ డివిజన్ ఆర్ అండ్ బి ఈఈ కి, స్థానిక తహాశీల్దార్ కి అర్జీలు పెట్టడం జరిగింది.రెండు శాఖల అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే నిర్వహించి రహదారికి రెండు వైపులా ఆక్రమణలు తొలగించాల్సిందిగా 7 నెలలు క్రితమే అర్జీలు పెట్టామని కార్యదర్శి వెల్లడించారు

# గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

## *గిరిజనులకు అండగా ఉంటాం... టిడిపి నాయకుడు పలసాని ఈశ్వర్ రెడ్డి*



**చేజర్ల అక్టోబర్ 29 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలో పెరుమాళ్ళ పాడు గ్రామంలో గ్రామ టిడిపి నాయకుడు పలసాని ఈశ్వర్ రెడ్డి మొంథా తుఫాను కారణంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలుసుకొని గిరిజన కాలనీలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. బియ్యం కందిపప్పు వంటివి 12 రకాల నిత్యవసర సరుకులు సుమారు 30 గిరిజన కుటుంబాలకు పంపిణీ చేసారు.పలసాని ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి సూచనల మేరకు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సలహాల మేరకు ఈ నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేశామని తెలిపారు.ఈ తుఫాను తీవ్రత అధికం అవడంతో మూడు రోజుల నుంచి తీవ్ర వర్షాలు కారణంగా గిరిజనులు జీవనోపాధిని కోల్పోయారు అని అన్నారు.ఈ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామ న్నారు.అలాగే గిరిజనులకు మరింత భరోసానివ్వడం జరిగినది. పలసాని ఈశ్వర్ రెడ్డి వెంట పెరుమాళ్ళ పాడు గ్రామ సీనియర్ నాయకుడు కిలారి జయరామయ్య మాదాల జనార్దన్ నాయుడు వేమన మహేష్ అజ్మీర్ వెంకయ్య నాయుడు మహేంద్ర నాయుడు పార్థు నాయుడు రజాక్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వందేళ్ళ నాటి మర్రి వృక్షం...మొంథా తుఫాన్ కి నేల కూలింది ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామంలోని ప్రధాన కూడలిలో వందేళ్ళ నాటి మర్రి వృక్షం మొంథా తుఫాన్ తాకిడికి నేల కూలింది.గ్రామంలో చాలామంది కి నీడనిచ్చిన ఈ కల్ప వృక్షం తుఫాన్ సృష్టించిన బలమైన గాలివానకు కూకట్ వేళ్ళతో సహా మరి వృక్షం నేలకొరిగింది.

**- వార్తా ప్రభ ప్రతినిధి, జి.కొండూరు**

# నిర్వాసితులకు అండగా కూటమి నాయకులు



**కంకిపాడు అక్టోబర్ 29 (వార్తా ప్రభ,ప్రతినిధి)** మొందా తుఫాను ప్రభావం వలన ప్రాణా నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో కంకిపాడు మండలంలోని పలు గ్రామాలలో నిర్వాసితులను ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిర్వాసితులను గుర్తించి, పునరావాస కేంద్రాలు కేంద్రాలకు తరలించడంలో కూటమి నాయకులు కీలక పాత్ర పోషించారు. శాసనసభ్యులు బోడె ప్రసాద్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో కూటమి నిర్వాసితులకు అండగా నిలబడ్డారు. కంకిపాడు జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో సుమారు 300 మందికి పునరావాసం కలిగించి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పులి శ్రీను, కాకమాను రమేష్, విక్రం, వెంకట్, జయ. అల్పాహారం, భోజనం, వైద్యం సకాలంలో అందేలాగా చర్యలు తీసుకుని సమస్య ఏమైనా ఉంటే తెలియపరచాలని భరోసా ఇచ్చారు.

# అన్నార్తులకు అన్నం పెట్టిన కందుల వెంకటేశ్వరరావు



**గుంటూరు అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి ):-** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం చిలికి చిలికి మొంథా తుఫాను గా ఉద్భవించి ఆంధ్ర రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన క్రమమందు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో గల మండలం కేంద్రమైన చెరుకుపల్లి లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అతలాకుతలమై ఏ ఉపాధి లేకుండా ఉసూరుమంటూ బిక్కమొహాలతో ఆకలితో అల్లాడిపోతున్న అభాగ్యులకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి వర్యులు అనిగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు చెరుకుపల్లి చెన్నకేశవస్వామి ఆలయ ఛైర్మన్ కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు దెబ్బకి ఉపాధి కోల్పోయి చేతిలో చిల్లిగవ్వ కూడా లేక పిల్లాపాపలతో ఆవురావురమంటూ ఆకలితో అలమటిస్తున్న వెయ్యి మంది బలహీనులను తన హక్కున చేర్చుకొని కలత చెందకండంటూ భరోసా కల్పించి అన్నార్తుల యావన్మందికి కడుపారా షడ్రుచుల సుభోజనంబును వడ్డించి ఆకలి బాధను తీర్చడంతో సుభోజనాన్ని ఆస్వాదించిన యావన్మంది అన్నదాత సుఖీభవ అనటమే కాకుండా కుటుంబ సమేతంగా ఎల్లకాలమందు ఆ మణికంఠుని ఆశీస్సులతో కలకాలం చల్లగా వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ మహోత్తర కార్యక్రమంలోచెరుకుపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శొంఠి సుబ్బారావు, మొఖమాటం రాధాకృష్ణ మూర్తి, దివి రాంబాబు మరియు మండల తెలుగుదేశం పార్టీ ఆధిపత్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన కౌలు, అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండ

## కాకినాడ రూరల్ టీడీపీ నేతలు నులుకుర్తి, డాక్టర్ చప్పిడి



**కరప, అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన కౌలు, రైతులకు కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వారు బుధవారం కరప మండలంలోని కూరాడ, వాకాడ, యండమూరు, గొర్రిపూడి(మంత్రాలతూము) గ్రామాల్లో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు, గాలివానల కారణంగా నేలకొరిగిన, నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా వారు రైతులు ఎవరూ అధైర్య పడవద్దనీ, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకున్న వివరాలతో ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కరప మండలంలో ఖరీఫ్ సాగులో సుమారు 2850 ఎకరాల్లో వరి పంటలు పడిపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. తుఫాను కారణంగా కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన కౌలు రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నదాతలు కలత చెందవద్దని, కౌలు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు దేవు వెంకటేశ్వర్రావు (వెంకన్న), సర్వసిద్ధి ఏడుకొండలు, మేడిశెట్టి పాండురంగ, సింహాచలం, బొమ్మతి చిట్టిబాబు, మారెళ్ళ ఈశ్వరరావు, పాలిక శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కొన్నాం

● పూర్తిగా కోలుకునే వరకు అలసత్వం వద్దు ● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ● కొండపల్లి ఎమ్మెల్యే వసంత పర్యటన





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రకృతి విపత్తు మొంథా తుఫానును సమిష్టి కృషితో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, దీని ప్రభావంతో నేడు బుధవారం కూడా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టీ కాలనీ, వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం పర్యటించారు. డ్రైనేజి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపాలిటీ సిబ్బందికి సూచించారు. శాంతినగర్ శివార్లలో బుడమేరు డైవర్షన్ ఛానెల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎట్టకేలకు మంగళవారం అర్ధరాత్రి మొంథా తుఫాన్ తీరం దాటిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా సమిష్టిగా పని చేసి ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం లేకుండా కృషి చేసిందన్నారు.తాజాగా కురుస్తున్న భారీవర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది పూర్తి సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు.గత వరదలను దృష్టిలో ఉంచుకుని వెలగలేరు హెడ్ రెగ్యులేటర్, బుడమేరు డైవర్షన్ ఛానల్ పై నిరంతరం నిఘా ఉంచామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలను (రెస్పాన్స్ టీమ్స్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా పునరావాస కేంద్రాల్లో 24 గంటలూ సిబ్బందిని ఉంచి, తగిన మందులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పంచాయతీరాజ్, రహదారులు-భవనాలు, విద్యుత్తు శాఖలు నిరంతరం పరిస్థితుల్ని గమనిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పర్యటనలు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# క్వారీ ప్రమాదంలో మృతుడి కుటుంబానికి వైఎస్సార్సీపీ పరామర్శ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** క్వారీ లో పై నుంచి జారిపడి మరణించిన ఉప్పుతల కృష్ణ కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాలతో బుధ వారం పరామర్శి ంచారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి, కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గుంజా శ్రీనివాసు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.క్వారీల్లో పనిచేసే కార్మికులు ప్రమాదాల బారిన పడి మరణించినప్పుడు క్వారీ యజమానులు నామమాత్రపు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం నిత్యకృత్యమైపోయిందని విమర్శించారు, దీనిపై ప్రభుత్వం స్పందించి కార్మిక సంక్షేమ బోర్డు నుంచి మృతుడి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భద్రత విషయమై యాజమాన్యాలు తగిన సేఫ్టీ పరికరాలను సమకూర్చాలని కార్మిక శాఖ విరివిగా తనిఖీలు చేసి కార్మికుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మైలవరం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంచం జయరాజు, కాచవరం గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్,ఎంపీటీసీ సభ్యుడు రంగస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత పునరావాస కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించిన పశ్చిమ తహసీల్దార్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ తహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా బుధవారం ఉదయం పునరావాస కేంద్రం ని పరిశీలించారు. హెచ్ బి కాలనీ భవానీపురం లో వి ఎమ్ సి కల్యాణ మండపం పునాసకేంద్రం లో వున్న తుఫాన్ ప్రభావిత బాధితులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు పర్యవేక్షించారు. టిఫెన్,బోజనం అందుతుందాని ఇంకా మెరుగైన సేవలు కావాలాని అడిగి తేలుసుకున్నారు. ఏదైనా అవసరమైన మేరకు అందరికీ అందుబాటులో అన్ని చౌకర్యాలు ఏర్పాటు చేశామని పునరావాసులకు వెల్లడించారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని చెప్పారు. విజయవాడ పశ్చిమ తాను తమ సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# విద్యుత్ పునరుద్ధరణకు మరింత సమయం



**కోడూరు, అక్టోబర్ 29(వార్తా ప్రభ) :**కోడూరు మండలంలో విద్యుత్ పునరుద్ధరణకు మరింత సమయం పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ గోపి తెలిపారు. కోడూరు మండల వ్యాప్తంగా అనేకచోట్ల చెట్లు విద్యుత్ వైర్లపై పడి విద్యుత్ స్తంభాలు నేలకి వోరిగాయి అన్నారు. విశ్వనాధపల్లి పరిధిలో కొంతమేరకు విద్యుత్ పునరుద్ధరణ జరిగిందని, కోడూరులో ప్రత్యేక బృందాల ద్వారా పునరుద్ధరణ పనులు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు

# తీర ప్రాంత గ్రామాలలో పర్యటించిన అవనిగడ్డ ఎమ్మెల్యే



**కోడూరు, అక్టోబర్ 29(వార్తా ప్రభ) :**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో ఉన్న తుఫాన్ బాధితులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత వర్షాలు వీడే వరకు శిబిరాల్లోనే ఉండాలని బాధితులకు సూచించారు. తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని కూటమి నాయకులు సూచించారు.

# జాతీయ ఛాంపియన్‌షిప్ క్రికెట్ టోర్నమెంటు కు బధిర క్రికెటర్ నాగూర్ ఎంపిక



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆల్ రౌండర్ క్రికెటర్ ఎండీ. నాగూర్ న్యూఢిల్లీలో నవంబర్ 3 నుండి జరగనున్న ఐడిసిఎ 9 వ జాతీయ బధిర క్రికెట్ ఛాంపియన్‌షిప్ కు ఎంపికయ్యాడు.ఇండియన్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహి ంచే ఈ టోర్నమెంట్ లో దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి బధిర క్రికెటర్లు ఉత్తేజకరమైన టీ20 మ్యాచ్‌లలో పాల్గొంటారు. ఇప్పటికే నాగూర్ జాతీయ బధిర క్రికెట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అనేక అవార్డులతో పాటు ప్రశంసలు పొందారు. మరోసారి రాష్ట్రం తరఫున ఆడే అవకాశం రావడం తో అందరి అంచనాలు అందుకునే విధంగా ప్రతిభ కనిపించాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అనంతలక్ష్మి పర్యటన

**పెడన అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పలు ప్రాంతాలలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భీముని అనంతలక్ష్మి బుధవారం పర్యటించారు. తోటమూల కొంకేపూడి గ్రామాలను సందర్శించి పొలాలను పరిశీలించి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పెడన మండలంలోని తోటమూల కొంకేపూడి గ్రామాలను సందర్శించి పొలాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమినాయకులు కూడా పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడు అవయవదానంతో నలుగురికి జీవదాత



**కాకినాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యువకుడు తన అవయవాలను దానం చేసి నలుగురికి కొత్త జీవం ఇచ్చాడు. కోనసీమ జిల్లా అమలాపురంకు చెందిన జి. మహేష్ అనే యువకుడు ఈ నెల 26వ తేదీ అర్ధరాత్రి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన చికిత్స కోసం అతడిని మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడకు తరలించారు. అయితే వైద్యుల అంత ఎంత ప్రయత్నించినా యువకుడి బ్రెయిన్ స్పందించకపోవడంతో , 27వ తేదీన వైద్య బృందం యువకుడిని బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించింది. ఈ నేపథ్యంలో యువకుడి తల్లిదండ్రులు అవయవదానంపై అవగాహనతో ముందుకు వచ్చి,తమ కుమారుడి అవయవాలను దానం చేయడానికి అంగీకరించారు. జీవన్‌దాన్ అనుమతితో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో అవయవ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఫోరెన్సిక్ మెడిసిన్ డా.పి. ఫణి కిరణ్ పర్యవేక్షణలో, డా. కళ్యాణ్ బాబు సిహెచ్ (యురాలజిస్టు), డా. రాజా అమరేంద్ర ఎం.(నెఫ్రాలజిస్టు), డా. కిషోర్ బాబు (అనస్థీషియా) డా.అరవింద్ జి. క్రిటికల్ కేర్, హెచ్వోడి మెడికవర్ ట్రాన్స్‌ప్లాంట్ టీమ్ సమన్వయంతో అవయవాలు సేకరించారు.సేకరించిన అవయవాలను గ్రీన్ చానల్ ద్వారా అవసరమైన ఆసుపత్రులకు తరలించి, ఐదుగురికి కొత్త జీవితం అందించారు.జీవన్‌దాన్ ప్రతినిధి డా. కె.రాంబాబు మాట్లాడుతూ అవయవదానం అనేది జీవితానికి పరమార్థం. ఒకరి జీవిత ప్రయాణం ముగిసినా,ఆయన అవయవాలు మరెందరికో కొత్త శ్వాసగా మారతాయి. ఇది కేవలం దాతృత్వం కాదు ు సమాజానికి మనం అందించే అత్యంత విలువైన బహుమతి,మరొకరికి కొత్త జీవితం అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ శుభాకర రావు మాట్లాడుతూ బ్రెయిన్‌డెడ్ రోగి తిరిగి జీవించడం సాధ్యం కాదు,కానీ ఆయన అవయవాలు మరెవరైనా బతికేలా చేస్తాయి. అవయవదానం అనేది మానవత్వానికి గొప్ప ఉదాహరణ.ఇలాంటి దాతృత్వ నిర్ణయాలు సమాజంలో జీవం నింపుతాయి, కొత్త ఆశలను కలిగిస్తాయి.ఈ సందర్భముగా అవయవ దానం చేయుటకు ముందు వచ్చిన ఆ కుటుంబాన్ని అభినందించారు.

# తుఫాను వర్షాభావ ప్రాంతాల్లో ప్రజలకు సహాయంగా కూటమి శ్రేణులు..







**గుడ్లవల్లేరు మండలం, రూరల్, గుడివాడ టౌన్ మరియు నందివాడ మండలాలలో ఏర్పాటుచేసిన పునరావసకేంద్రాలను అధికారులతో కలిసి కూటమి నాయకుల పర్యటన.. గుడ్లవల్లేరు మండలం యమ్‌పిడిఓ ఆఫీస్ నందు అధికారులతో రివ్యూ మీటింగ్.. తక్షణమే డ్రైనేజ్ మరియు ఎలక్ట్రికల్ సమస్యలపై చర్యలు.. గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేసిన కూటమి నాయకులు..**

**గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాను భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. కూటమి నాయకులు సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు కూటమి శ్రేణులు ప్రజలకు సహాయంగా ఉంటారని నాయకులు పేర్కొన్నారు. మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురువనున్న దృష్ట్యా కూటమి నాయకులు బుధవారం గుడ్లవల్లేరు మండలంలో పర్యటించారు. సీనియర్ టిడిపి నాయకులు ఏపి సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని) జనసేన పార్టీ ఇంచార్జ్ బురగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, మండల పార్టీ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి, రూరల్ మండలం పార్టీ ప్రెసిడెంట్ వాసే మురళి తదితర నాయకులు అధికార యంత్రాంగంతో కలిసి.. పట్టణంలో గుడ్లవల్లేరు మండలం పలు గ్రామాల్లో పర్యటించారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడిన నాయకులు రాత్రి నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ పలు సూచనలు చేశారు. సమస్యలు తలెత్తితే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించడంతో పాటుగా, స్థానికంగా ఉన్న కూటమి నాయకుల దృష్టికి తీసుకొస్తే తక్షణ సహాయం అందేలా కృషి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో జగన్మోహన్రావు, వల్లపనేని రంగాబాబు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మళ్లీపెద్ది సుబ్రమణ్యం, వంశీ, కొడాలి రామరాజు, ఈడే మోహన్, పండ్రాజు సాంబశివరావు, రమేష్ చౌదరి, గోవాడ శివ, అట్లూరి స్వరూప్, పిన్నేరు రమేష్, పామర్తి సత్తిబాబు, గరికపాటి, బుల్లా కింగ్, సాయి, వేమూరి త్రినాథ్, పడాల పూర్ణ, సీతయ్య, దారం శ్రీను, మళ్లీ పోయిన అశోక్, యమ్. నాగరాజు, నెరుసు నాగరాజు, వీర్ల శివ, బెజ్జవరపు విష్ణు ప్రసాద్, తాడికొండ శ్రీనివాసరావు, శ్రీనాథ్, నిరంజన్, రేమల్లి రజనీకాంత్, మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఎర్రచెరువు గండి ని పరిశీలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**జి.కొండూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాను ప్రభావంతో జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎర్రచెరువుకు పడిన గండిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. గతంలో పడిన గండికి తాత్కాలి కంగా మరమ్మతులు చేపట్టగా,తుఫాన్ కారణం గా చెరువుకు భారీగా వరద నీరు చేరి మళ్ళీ ఎర్రచెర్వు నుంచి వరద నీరు లీకై గండి ఏర్పడిందని రైతులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ గండి నుంచి వరద నీరు దిగువన ఉన్న వెల్లటూరు చెరువుకు చేరుతుందని ఎమ్మెల్యే వసంత కు రైతులు తెలిపారు.చెరువు కు పడిన గండిని శాశ్వత ప్రాతిపదికన పూడ్చివేసి మరమ్మతులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట ఏసీపీ వై ప్రసాదరావు,సీఐ చంద్రశేఖర్,డిటి విజయ్ కుమార్, అక్కల గాంధీ, కేసరి వెంకటేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఏడిఎఫ్ఓ ఆంజనేయులు నేతృత్వంలో ముమ్మరంగా తుఫాను సహాయక చర్యలు..



**గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తుఫాను ప్రభావంతో భారీ గాలులతో గుడివాడలో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో నేలకూలిన చెట్లు.. ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లనుండి సమాచారం నుండి సమాచారం అందిన వెంటనే నిమిషాల వ్యవధిలో కృష్ణాజిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు నేతృత్వంలో గుడివాడ విపత్తు స్పందన అండ్ అగ్నిమాపక శాఖ బృందాలు మరియు పోలీస్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని రోడ్లపై కూలిన వృక్షాలను జెసిబి, యంత్ర సహకారంతో మూడు ప్రాంతాల్లో కూలిన చెట్లను నిముషాల వ్యవధిలో బృందాలు పూర్తిగా తొలగించడం జరిగింది. ముఖ్యంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకూలాయి. ఈ క్రమంలో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న విపత్తు స్పందన అండ్ అగ్నిమాపక శాఖ బృందాలు చిమ్మ చీకటిలో అధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు విజయవంతంగా తొలగిస్తున్న బృందాలు. అలాగే ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించడం జరిగింది.

# వీరవల్లి గ్రామంలో ముంథా తుపాను బాధితులకు అండగా దాతలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ముంథా తుపాను ప్రభావంతో వీరవల్లి జడ్పీ హైస్కూలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులకు గ్రామ ప్రముఖులు టీడీపీ నాయకులు కలపాల శ్రీధర్ ( రాజబాబు) సహకారంతో పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు విచ్చేసి బాధితులకు భోజనాలు వడ్డించారు..తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో గత మూడు రోజుల క్రితం చేరువుల్లో కాల్వ గట్ల మీదా నివాసముంటున్న ప్రజలను పోలీసు శాఖ రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది కలిసి వారిని ఖాళీ చేయించి జడ్పీ హైస్కూల్ పునరావాస కేంద్రానికి తరలించారు. గత మూడు రోజులు నుంచి ప్రభుత్వం, దాతల సహకారంతో బాధితులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా ఈరోజు బాధితులకు తుఫాన్ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కార్మికులకు కలపాల శ్రీధర్ ముందుకు వచ్చి భోజనాలు ఏర్పాటు చేశారు. కలపాల రాజబాబు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేస్తున్న సహాయక కార్యక్రమాలు తమ వంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చామని కలపాల రాజబాబు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత, పిల్లా రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, సూర్యనారాయణ సొసైటీ బ్యాంకు చైర్మన్ కలపాల నాని బాబు, ఎంపిటీసీ అమృతవల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, నళీనికాంత్, గోళ్ల విష్ణు, లంక కిషోర్ , మల్లిఖార్జునరావు వడ్లపూడి రమేష్ , పంచాయతీ ఈవో పి హరికృష్ణ , వీఆర్వో సునీల్ కుమార్, వీ ఆర్ ఏ కోటేశ్వరరావు పంచాయతీ సిబ్బంది ప్రవీణ్, ప్రసాద్ సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ నానారావు ,ఏఎన్ ఎం కమల కుమారి సునీత, ఎంఎస్ కే వాణి, వందన, సర్వేయర్లు వినోద్ , బాలరాజు , అగ్రికల్చర్ అసిస్టెంట్స్ హిమవర్ధని నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు..

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేస్తున్న ప్రభుత్వ అధికారులు



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు పలు సూచనలు, సలహాలు తహసిల్దార్ శాంతిలక్ష్మి, ఎండిఓ జి శ్రీను,ఎస్సై అర్జున్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లు పర్చా సుధా శ్రీ, ప్రభాకర్,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ వలన నష్టపోయిన కౌలురైతులను ఆదుకోవాలి

## -ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం డిమాండ్.

**విజయవాడ, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు,వరదలు ,ఈదురు గాలులు వల్ల ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని, మరో 1.38 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలు కూడా నష్టపోయాయని ప్రాథమిక తెలుస్తోందని, దెబ్బతిన్న పంటలను ఎన్యూమరేషన్ చేయాలని, నష్టపరిహారాల నమోదులో కౌలు గుర్తింపు కార్డు ఉన్న లేకపోయినా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య పి. జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ మేరకు నేడు పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. రాష్ట్రంలో వరి, పత్తి,మొక్కజొన్న,కూరగాయల పంటలైన అరటి, బీరపాదులు, కాకరపాదులు, దొండపాదులు ఆకుకూరలతో పాటు రొయ్యల చెరువులు, చేపల చెరువులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి ముందస్తుగా కౌలు చెల్లించి పంటలు పండించారని, చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావం వల్ల రైతులను తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న అన్ని పంటలను ఎన్యూమరేషన్ చేసి ఎకరానికి ఆహార పంటలకు రూ. 50,000 వాణిజ్య పంటలకు రూ. 75000, ఉద్యాన పంటలకు రూ.లక్ష మరియు చేపల,రొయ్యల చెరువులకు లక్ష చొప్పున పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎ.కాటమయ్య పి.జమలయ్య రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు నిబంధనలు సడలించి రంగు మారిన పత్తిని, గుడ్డుపత్తిని, మరియు ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి కౌలురైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిలవ పంటలను కాపాడటానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు

# పురపాలక సంఘ ఆవరణలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు



**పెడన,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** పెడన పురపాలక సంఘ ఆవరణ పరిధిలో బుధవారం నాడు పలువురు ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని ఈ సందర్భంగా పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా 19 వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జయేశ్ 23వ వార్డు కౌన్సిలర్ మెట్ల సుబ్రహ్మణ్యం 18 వార్డు ఇన్చార్జ్ కోమట్ల అనిల్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ఎల్. చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు సీనియర్ అసిస్టెంట్లు డిడి సుబ్రహ్మణ్యం ఎస్వీ కృష్ణయ్య యువ నాయకులు కటకం నాగకుమార్ మాజీ గ్రంథాలయ చైర్మన్ రౌతుల ప్రసాద్ ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ పి. హరి కిషోర్ సచివాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుత్తా చంటి ఆధ్వర్యంలో నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణి..



**గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రూరల్ మం॥ పరిధిలోని బొమ్ములూరు గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు సీనియర్ టిడిపి నాయకులు తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు గుత్తా శివరామకృష్ణ (చంటి) ఆధ్వర్యంలో బొమ్ములూరు గ్రామ శివారులో ఉన్నటువంటి వృద్ధులకు, వికలాంగులకు కూరగాయలు అలాగే దుప్పట్లు సుమారు 160 మందికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా గుత్తా చంటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. అమెరికాలో ఉన్నా కూడ గుడివాడ ప్రజలకు ఏమాత్రం అసౌకర్యం కలగకూడదని ఎప్పటికప్పుడు మాతో ఫోన్లో మాట్లాడుతూ ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా గ్రామ పెద్దలు ముందు పాల్గొని ప్రజల అవసరాలు తీర్చవలసిందిగా ఆయన మాకు చెప్పగా మేము దానికి మా వంతు సహాయంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నవీన్ శ్రీకాంత్ యాదవ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు.

# చంద్రగూడెం-సజ్జపాడు రోడ్డులో అడ్డంగా పడిపోయిన చెట్టు

## -పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు ఆధ్వర్యంలో చెట్టు తొలగింపు



**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ సృష్టించిన గాలివాన తాకిడికి మైలవరం మండలంలోని చంద్రగూడెం నుంచి సజ్జపాడు వెళ్లే రోడ్డులో రోడ్డుకు అడ్డంగా పెద్ద వేపచెట్టు కూలిపోయింది. దీంతో ఆ దారిలో రాకపోకలకు ఇబ్బంది కలగడం తో మైలవరం తహశీల్దార్ అబ్దుల్ దరియా, ఎంపీడీవో పి.అనురాధ పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు చెట్టును తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు.అధికారులు,గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు,గ్రామ సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో చెట్టును తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. చెట్టు తొలగించే కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఆర్. శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ ఉమ్మడి కృష్ణా జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు..



**గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** 2025-2026 సాంవత్సరిక క్రీడా ప్రణాళికలో భాగంగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ అక్టోబరు 31వ తేదీన ఎన్.టి.ఆర్. మెమోరియల్ కృష్ణా మరియు ఎన్.టి.ఆర్. జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ (పురుషులు మరియు స్త్రీలకు) నిర్వహిస్తున్న స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం ఉదయం స్టేడియం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైస్ ఛైర్మన్ యలవర్తి మాట్లాడుతూ 31వ తేది శుక్రవారం రోజున ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ మెమోరియల్ కృష్ణా మరియు ఎన్.టి.ఆర్. జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న పవర్ లిఫ్టర్స్ అందరూ కూడా పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారులకు భోజన వసతి కల్పించబడునని తెలియజేసారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్ మరియు బహుమతులను ఈనెల 31వ తేది సాయంత్రం జరుగు ముగింపు సభ నందు ఇవ్వబడును. ఇతర వివరములకు ఎన్.టి.ఆర్. స్టేడియం వెయిట్ లిఫ్టింగ్ కోచ్ నెం॥ 85220 99995ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సభ్యులు వల్లభనేని లక్ష్మీవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**తోట్లవల్లూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్రం డిమాండ్ చేశారు. మండలంలోని గరికపర్రు, పెనమకూరు గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు.తుపాను కారణంగా దెబ్బతిన్న వరి పైరును శివనాగేంద్రం పరిశీలించి రైతులను పరామర్శించారు. దెబ్బతిన్న పంటలను వెంటనే అధికారులు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఆయన కోరారు. పంట చేతి కందే దశలో రైతులకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన విధంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే కొండల బాబు, బుల్లియ, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులను ఆదుకున్న ఎల్వీఆర్ ఫౌండేషన్



**పెడన,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు పెడన నియోజవర్గ జనసేన నాయకులు లింగం నాగేశ్వరావు ఎల్ వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని బాధితులు 800 మందికి దుప్పట్లు పంపిణీ చేసారు. అలాగే పెందుర్రు గ్రామంలోని పునరావాస కేంద్రంలో 100 మందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



తుఫాన్ బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు.. వడ్లమన్నాడు గ్రామంలో మొంథా తుఫాను బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు ఏపీ ఎస్ఏడిఏ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ప్రొఫెసర్ దావులూరి సురేంద్ర బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్నేరు రమేష్ బాబు, ఉప సర్పంచ్ గరికిపాటి రాంబాబు, గరికిపాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది కటికల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
–గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :

# సమన్వయంతో తుఫాను సహాయక చర్యలు

● ప్రాణనష్టాన్ని తగ్గించాం.. ప్రజలకు భరోసా కల్పించాం

● పునరావాస శిబిరాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం, నిత్యవసరాలు మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, వాతావరణ శాఖ హెచ్చరిక లు, అధికార యంత్రాంగం సమన్వయంతో మోంతా తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓదూరు గ్రామంలో తుఫానుకు నేలవారిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తుఫాను పట్ల వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణా నష్టం జరగకుండా కాపాడుకున్నాం అన్నారు. తుఫాను ముందస్తు చర్యలతో పాటు, 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను హాస్పిటల్స్ లో చేర్చడం, వృద్ధులు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ, లక్షల మందిని తుఫాను సహాయక శిబిరాల్లో చేర్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడం, 24/7 నిరంతరం సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అందరూ పరిస్థితులు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు. ఇది ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు లాంటి అత్యంత సమర్ధ నాయకుడు మైక్రో లెవెల్ మేనేజ్మెంట్ చేయగలగడం వల్లనే సాధ్యమైంది అన్నారు. అలాగే పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు వంటి నిత్యవసరాలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. తుఫాను కారణంగా పనులు లేని కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బీభత్సంతో వణికిన ప్రజలు



**తోట్లవల్లూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తుఫాను బీభత్సంతో ప్రజలు వణికిపోయారు. ఈదురుగాలులు, భారీ వర్షం తీవ్రతతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో చిమ్మ చీకట్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ గడిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులతో పల్లెల్లో ప్రజలు భీతావహులయ్యారు. తుఫాను తీవ్రతతో గత రెండు రోజులుగా జనజీవనం స్తంభించినట్లయింది. రహదారులపై పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో వాహనాల రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలుల తీవ్రతకు లంకల్లోని అరటి పంట, మాగాణిలోని వరి పంట పలు చోట్ల నేలకొరిగాయి. చేతికంది వస్తుందనుకున్న అరటి, వరి పంటలు నేల వాలటంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దెబ్బతిన్న పంటలను వెంటనే నమోదు చేసి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# జాతీయ మహిళా కబడ్డీ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు



**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** చెన్నైలోని వినాయక మిషన్ రీసెర్చ్ యూనివర్సిటీలో ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా కబడ్డీ పోటీలకు స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి బుధవారం తెలియజేశారు. కళాశాలలో బిఎ మూడో సంవత్సరం చదువుతున్న ఎల్.ధిల్లీశ్వరి, టి.అశ్విని తమ ప్రతిభను కనబరిచి ఈ జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. గతవారం విజయవాడలో నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కృష్ణ అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ పోటీలలో ఎల్ హెచ్ ఆర్ కళాశాల జట్టు ఛాంపియన్స్ గా నిలిచిందని, ఈ జట్టు నుంచి యూనివర్సిటీ మహిళా జట్టుకు ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం వీరిలో టి.అశ్విని కెప్టెన్ గా నామినేట్ కావటం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి తమ ఆనందాన్ని వ్యక్తంచేస్తూ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఈ ఇద్దరు మహిళా క్రీడాకారులు కళాశాలకు మంచి పేరు తెచ్చారని అన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే దక్షిణ భారత విశ్వవిద్యాలయ పోటీలలో కూడా తమ విద్యార్థులు కీలకపాత్ర పోషించి కృష్ణ యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# నష్టాల సత్వర అంచనాలకు డ్రోన్ సాంకేతికత

● మండలానికో ప్రత్యేక డ్రోన్ సర్వే బృందం ● తక్కువ సమయంలోనే కచ్చితమైన, పారదర్శక నివేదికల రూపకల్పనకు వీలు ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** జిల్లాలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంటలతో పాటు రహదారులు, వంతెనలు, ఇళ్లు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించి జరిగిన నష్టాన్ని వేగవంతంగా, కచ్చితంగా, అత్యంత పారదర్శకంగా అంచనా వేసేందుకు డ్రోన్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)లో కలెక్టర్ లక్ష్మీశ.. తుపాను నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసేందుకు డ్రోన్ కార్పొరేషన్ ద్వారా తొలిగా అందుబాటులోకి వచ్చిన డ్రోన్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తుపాను ప్రభావిత ప్రజలకు వీలైనంత త్వరగా సహాయసహకారాలు అందించే లక్ష్యంతో నష్టాలను సత్వరం అంచనా వేసేందుకు ఆధునిక సాంకేతికత దోహదం చేస్తుందని.. జిల్లాలోని 20 మండలాల్లో నష్టాల అంచనాలకుగాను ఒక్కో మండలానికి ఒక డ్రోన్ టీమ్ పనిచేస్తోందని వివరించారు. సంప్రదాయ పద్ధతులతో పోల్చితే చాలా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలోని ప్రాంతాల్లో డ్రోన్ సాంకేతికత ద్వారా కచ్చితమైన ఆధారాలతో నష్టాలను అంచనా వేయొచ్చన్నారు. హై రిజల్యూషన్ ఇమేజరీ, ఫుటేజీ ద్వారా ఇది సాధ్యపడుతుందన్నారు. మనుషులు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉన్న ప్రాంతాల్లోనికి సైతం డ్రోన్లను పంపి.. అక్కడి పరిస్థితిని తెలుసుకొని నష్టాన్ని విశ్లేషించేందుకు డ్రోన్లు ఉపయోగపడతాయన్నారు. డిజిటల్ మ్యాపులు, ఫొటోలు, 3డీ నమూనాల రూపంలోనూ పంట నష్టం నివేదికలను రూపొందించి పారదర్శకతను పెంపొందించవచ్చన్నారు.

**పునరుద్ధరణ పనులకూ దోహదం:** డ్రోన్ సాంకేతికత ద్వారా సేకరించిన డేటా ఆధారంగా పునరుద్ధరణ, పునర్నిర్మాణ పనులను సైతం సత్వరం చేపట్టేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని త్వరగా, సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# 'సేవ' సామాజిక బాధ్యత.. జమ్మలమడక నాగమణి..

● కాకినాడ గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ.. ● మొంథా తుపాను బాధితులకు బాసటగా జమ్మలమడక.. ● పునరావాస కేంద్రాల్లో ఆహారం, బిస్కెట్లు, పళ్లు అందజేత..



**కాకినాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బాసటగా నిలిచారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. మంగళవారం జమ్మలమడక నాగమణి యువసేన ఆధ్వర్యంలో కాకినాడ, చీరాలలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.. ఆమె గౌరవాధ్యక్షురాలిగా ఏర్పాటైన కాకినాడ గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్, చీరాల కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారం, పళ్లు, బిస్కెట్లు అందించారు.. కాకినాడ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వాస్పతి వద్ద రోగులకు వారి బంధువులకు ఆహారాన్ని అందించారు.. అదే సమయంలో చీరాల మండలం చినగంజాం ప్రభుత్వాస్పత్రిలో కృతి ఫౌండేషన్ అధ్యక్షురాలు ఆకురాతి అశ్వని ఆధ్వర్యంలో రోగులకు వారి బంధువులకు ఆహారాన్ని అందజేసారు.. సుమారు 500 మందికి ఇంటిలో వండించిన రుచికరమైన వేడి వేడి ఆహారాన్ని అందించారు.. పరోపకారమే పరమావధిగా ఫౌండేషన్ సేవలు కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు.. సమాజంలో అవకాశం ఉన్న ప్రతీ ఒక్కరు సేవను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.. అనంతరం మొంథా తుపాన్ నేపథ్యంలో చీరాల చినగంజాం అంధుల పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని .. అక్కడ తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పళ్లు, బిస్కెట్లు అందించారు.. తుపాను తీరం దాటినా దాని ప్రభావం మరో 24 గంటలు ఉంటుందని ప్రభుత్వం, అధికారులు సూచిస్తున్న తరుణంలో ప్రజలు సురక్షితంగా పునరావస కేంద్రాల్లో తలదాచుకోవాలని జమ్మలమడక నాగమణి అక్కడి ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్, కృతి ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు..

# పెడన మండలంలో నేలకొరిగిన 12 వందల ఎకరాలు

## –నేటి నుంచి ఐదు రోజుల వరకు నష్టం అంచనాలు





**పెడన,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** అనుకున్నట్టుగానే ఆరుగాలం పండించిన పంట నీటి పాలయ్యింది. మొంతా తుఫాను గాలుల ప్రభావం వలన పెడన నియోజకవర్గం లోని అధికశాతం పొలాలు నీట మునిగినట్లు అనధికార సమాచారం. పెడన మండలంలోని పలు గ్రామాల్లో వరిచేలు నేలకొరిగాయి. సుమారు 12 వందల ఎకరాల దాకా వరి పంట పడిపోయినదని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ జిన్ని తెలిపారు. గురువారం నుంచి ఐదు రోజులపాటు నష్టం అంచనాలను లెక్క వేయనున్నట్లు ఆమె చెప్పారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి వ్యవసాయం చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడులు ఎలా ఉంటాయో అని ఆవేదన చెందుతున్నారు. వరి పొలంలో నీరు ఉన్నట్టయితే మురుగు కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే తీసివేయాలని వరి పంట పడిపోయినచోట్ల నిలబెట్టి కట్టాలని ఐదు శాతం ఉప్పు ద్రావణం పనలపై పిచికారి చేయాలని పెడన మండల వ్యవసాయ అధికారిని సజ్జ జెన్ని తెలిపారు. ఇలా ఉండగా బంటుమిల్లి మండలంలోని 13 వేల ఎకరాల ఆయకట్టులో 50 శాతానికి పైగా పొలాలు నీట మునిగాయని డీసీ చైర్మన్ బొర్రా కాశీ వార్తా ప్రభ ప్రతినిధికి చెప్పారు.

# మొంథా తుఫాన్ నష్టం అపారం !

## రైతుకు కావాలి ఉదారం !





**అవనిగడ్డ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** బలమైన ఈదురుగాలులతో విరుచుకుపడిన మొంథా తుఫాన్ రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. అందినకాడికి అప్పులు తెచ్చి కడుపుకట్టుకుని ఇంటిల్లిపాదీ కాయకష్టం చేస్తూ వ్యవసాయాన్ని జీవనాధారంగా చేసుకుని భూదేవిని నమ్ముకుని పుట్టెడాశలతో కంటిపాపలా సాకుతున్న పచ్చటిపంటలు మొంథా ధాటికి అల్లాడిపోతే రైతు గుండె విలవిలలాడింది. బలమైన ఈదురుగాలులకు వాణిజ్య పంటలైన అరటి , బొప్పాయి,కూరగాయల తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీర్ఘకాలిక పంటలైన కొబ్బరి చెట్ల మొవ్వులు కదిలిపోయి దిగుబడి వస్తుందో రాదో తెలియని పరిస్థితి. ఇలా ఉండగా మాగాణుల్లో సాగవుతున్న వరి పైరు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. బిరుపొట్ట ,ఈనిక ,పాలుపోసుకునే దశలలో ఉన్న వరి పైరు మొంథా తుఫాన్ తాకిడికి పడకేసింది. నిన్నటి వరకూ పోటాకుల సొగసులతో ఠీవిగా నిలబడి ,పాలుపోసుకుంటున్న వరి కుంకులతో బరువెక్కి అరులొంచి చిరుగాలికి అటుఇటు కదులుతూ కనువిందు చేసిన వరిమొక్కలు నేడు చాపలా చతికిలపడి రైతు ఆశలను ఆవిరి చేశాయి. మొంథా తుఫాన్ ప్రభావం వారి దిగుబడులను గణనీయంగా తగ్గించేస్తుంది రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తగ్గే దిగుబడులు, పెరిగిపోయో ఖర్చుల నేపథ్యంలో అలాగే దమ్ము తొక్కించి రబీ అపరాల సాగుకు సమాయత్తమవడం భూ ఆరోగ్యానికి ,రైతు ఆర్థిక స్థితి మెరుగుపర్చుకునేందుకు కొంతలో కొంత మేలైన పనిగా పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. మొంథా తుఫాన్ ధాటికి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఉదారంగా ఆదుకుని నష్టాలు బారినుండి కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**ధైర్యంగా ఉండండి ఆదుకుంటాం..**

మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను,నష్టం వివరాలను పలువురు రైతులు బుద్ధప్రసాద్ కు వివరించారు. ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకుంటామని మండలి బుద్ధప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు,కూటమి శ్రేణులు తదితరులు ఉన్నారు.

# నేలకొరిగిన వరి పైరు పరిశీలన



**తోట్లవల్లూరు, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను మండల వ్యవసాయాధికారిణి గూడపాటి శ్రీదేవి బుధవారం సందర్శించారు. మండలంలోని ఐలూరు, గురివిందపల్లి, దేవరపల్లి, చాగంటిపాడు, భద్రిరాజు పాలెం, తోట్లవల్లూరు, తదితర గ్రామాలలో దెబ్బతిన్న వరి పైరును శ్రీదేవి పరిశీలించి రైతులను పరామర్శించారు. మండల వ్యాప్తంగా సుమారు 5090 ఎకరాలలో వరి, 900 ఎకరాలలో మినుము పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సునీల్, వ్యవసాయ సిబ్బంది కుమార్, దీపిక, ఆయేషా, ధాత్రికారాణి, కావ్య, మురళి, రైతులు పాల్గొన్నారు.

# పంట చేతికందే దశలో తుఫాను గాలికి నేలమట్టం

● తీవ్ర నష్టంలో ముదినేపల్లి మండలం పెదపాలపర్రు రైతులు

● ప్రభుత్వ సహాయం కోరుతూ విజ్ఞప్తి





**పెదపాలపర్రు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మొంథా తుఫాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షాలు ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను నేలమట్టం చేశాయి. ముందుగా కోతకు వచ్చే రకాలను సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. రైతులు చెబుతున్నట్లుగా, పంట కోత దశకు చేరి కొన్ని రోజుల్లో చేతికి అందబోతోంది. కానీ అకస్మాత్తుగా వీచిన గాలులు, వర్షాలతో పొలాలు నీటమునిగిపోయాయి. "మరికొన్ని రోజుల్లో కోత వేయబోతున్నాం. కానీ ఒక్కసారిగా గాలి, వర్షం వచ్చి మొత్తం పంట నీటిపాలైంది. మా కష్టం, ఖర్చు అంతా వృథా అయిపోయింది" అని గ్రామానికి చెందిన పంచాయితీ వార్డు సభ్యుడు శ్రీనివాస్, రైతు వెంకటేశ్వరరావు వాపోయారు. లోతట్టు న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నీరు నిలిచిపోయి ధాన్యం కుళ్లిపోయే ప్రమాదం నెలకొంది. నీరు త్వరగా దిగకపోతే మిగిలిన పంట కూడా నష్టపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. సాగు కోసం అప్పులు తీసుకున్న చిన్న, కౌలు రైతులు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, నష్టాన్ని అంచనా వేసి, నష్టపరిహారం అందించాలని పెదపాలపర్రు రైతులు కోరుతున్నారు. పంట బీమా త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



మొంథా తుఫాను ప్రభావంతో గత రెండురోజులు గా పడుతున్న వర్షం కారణంగా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారు ఎర్ర చెరువు కు భారీగా వరద నీరు చేరింది. దీంతో కళింగ వద్ద గండి ఏర్పడి పెద్ద ఎత్తున వరద నీరు ఈదురు కాలువ గుండా దిగువన ఉన్న వెల్లటూరు చెరువుకు చేరుతుంద ని రైతులు తెలిపారు. బురద,వరద నీటి కారణం గా గండిని పూడ్చేందుకు వీలు లేకుండా ఉందని రైతులు చెబుతున్నారు.

**–జి.కొండూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :**

# నిరుపేదలైన యాచకులు అన్నం పొట్లాలు పంపిణీ చేసిన స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తూఫాన్ కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హనుమాన్ జంక్షన్ లోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ , దేవాలయాల పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న. వృద్దులకు, నిరుపేదలకు, యాజకులకు బాపులపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్. సుమారు వంద మందికి పైగా ఆహార పొట్లాలను అందించారు. బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్ ను వీరమాచినేని సత్యప్రసాద్ సందర్శించారు. వారి యోగ క్షామాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడారు. తుఫాన్ రిలీఫ్ క్యాంప్ లో ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్న అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని బుజ్జి, గొట్టాపు వాసు, ముత్యాల సువర్ణరాజు,కొమ్మిరిశెట్టి కుమార్, బొల్లెద్దు బాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు ఎమ్మెల్యే వర్ల పరామర్శ



**తోట్లవల్లూరు,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** తుపాను కారణంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరు, బొడ్డపాడు గ్రామాలలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రంలో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకోవడంతో పాటు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితుల యోగక్షేమం తెలుసుకోవడంతోపాటు భోజనం వడ్డించారు. అలాగే తుఫాన్ గాలులకు నేలకోరిగిన వరి పైరును కుమార్ రాజా పరిశీలించి, రైతులను పరామర్శించారు. గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్, తహసిల్దార్ కుసుమ కుమారి, ఎంపీడీవో రవికాంత్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188